వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 5, సెప్టెంబర్ 2025 16 పేజీలు





## వరస తనిఖీలతో మీసేవ సెంటర్ల నిర్వహాకులకు

# ముచ్చెమటలు...



- జిల్లాలో రెండో రోజు కొనసాగిన ఆకస్మిక తనిఖీలు
- నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవు : మంగపేట తహశీల్దార్ రవీందర్
- త్వరలో ఏటూరునాగారంలో నూతన ఆధార్ కేంద్రాలు ఏర్పాటు : ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : గడచిన రెండు రోజులుగా ములుగు జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ దేవేందర్ మీసేవ సెంటర్లలలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు.ప్రజలకు మెరుగైన సేవలందించాలని లక్ష్యంతో అనుక్షణం కృషి చేస్తున్నారు.ఈ ఆకస్మిక తనిఖీలు కొందరు మీసేవ నిర్వాహకు లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందని తెలుస్తోంది. రెవిన్యూ శాఖ కార్యాలయంలోని ఆర్థిక కార్యకలాపాలకు కొందరు మీసేవ నిర్వాహకులు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నట్టు పుకార్లు వినబడుతు న్నాయి. ఈ క్రమంలో ఈ డిస్టిక్ మేనేజర్ చేస్తున్న ఆకస్మిక తనిఖీలతో రెవిన్యూ శాఖలోని కొందరు అక్రమార్కులతో అంటకాగుతున్న నిర్వాహకులకు ఈ తనిఖీలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి.

2లో



9లో

# కలానికి కళంకం

యూనియన్ల నాయకుల తీరుతో గంధరగోళం

అక్రమ కేసులతో ఆబాసు పాలౌతున్న జర్నలిస్టులు

## ఫార్మసీ కళాశాల ద్వారా కేయూ ప్రతిష్ట విశ్వవ్యాప్తం



9లో



2లో

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

## సింగరేణి నాలుగు గనులకు జాతీయ స్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

## ప్రమాదకరంగా

# నేషనల్ హైవే 960 రోడ్డు



2లో

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా నుండి భద్రాచలం వెల్లే జాతీయ రహదారి ఎన్.హెచ్ 960 రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురి సిన వర్షాలకు మున్సిపాలిటి పరిధిలోని ఆర్తీగార్డెన్ సమీపంలో రోడ్డుపై బురద నీరు నిల్వ ఉండడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయని పలువురు వాహనదారులు వాపో తున్నారు. రాత్రి సమయాల్లో ఆ రూట్‌లో వెళ్లే ప్రయాణికులు గుంతలను గమనించక ఒక్కసారిగా బ్రేక్‌లు వేయడంతో వాహన దారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. మరికొంతమంది గుంతలో పడి తీవ్ర గాయాల పాలైయ్యారు.

గుంతలమయమైన జాతీయ రహదారి
ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్న వాహనదారులు
పట్టించుకోని సంబంధిత అధికారులు

# ప్రమాదకరంగా నేషనల్ హైవే 960 రోడ్డు

**-గుంతలమయమైన జాతీయ రహదారి**
**-ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్న వాహనదారులు -పట్టించుకోని సంబంధిత అధికారులు**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా నుండి భద్రాచలం వెల్లే జాతీయ రహదారి ఎన్.హెచ్ 960 రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు మున్సిపాలిటి పరిధిలోని ఆర్తీగార్డెన్ సమీపంలో రోడ్డుపై బురద నీరు నిల్వ ఉండడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు వాహనదారులు వాపోతున్నారు. రాత్రి సమయాల్లో ఆ రూట్‌లో వెళ్లే ప్రయాణికులు గుంతలను గమనించక ఒక్కసారిగా బ్రేక్‌లు వేయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. మరికొంతమంది గుంతలో పడి తీవ్ర గాయాల పాలైయ్యారు. ఆ గుంతల రోడ్డుపై వెళ్లే వాహనాలు కూడా పాక్షికంగా దెబ్బతింటున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఒక్కొ గుంత సుమారు రెండు ఫీట్ల మేర లోతు ఉండడంతో వాహనదారులు గమనించక అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్డు ప్రక్కన వర్షపు నీరు ఆగి కాలువలను తలపించడంతో రోడ్డు ఉందనుకొని అందులోకి వెళ్లి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. గత నెల రోజుల నుండి రోడ్డు ఇలా గుంతల మయంగా ఉండగా సంబంధిత అధికారులు కనీసం అటువైపు



కూడా చూడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మేము రోడ్ టాక్సి సక్రమంగా చెల్లించినా కనీసం రోడ్డు మారామత్తు చేసే వారే లేరని వాహనదారులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో వేములవాడ నుండి భద్రాచలంకు అనేక వాహనాలు తిరుగుతాయని ఇంత రద్దీ ఉన్న ఈ జాతీయ రహదారిపై మరామత్తులు చేయడం లేదని ఇంత చిన్నచూపు ఎందకని పలువురు వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. మహబూబాబాద్ నుండి భద్రాచలం వైపు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు మరామత్తులు చేయాలని పలువురు ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

## హనుమాన్ విగ్రహానికి గద బహుకరణ

బయ్యారం,సెప్టెంబర్4,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలో తమ మొక్కు చెల్లించేందుకు స్థానిక రామాలయంలోని హనుమంతుని విగ్రమానికి పంచలోహ గదను కాకతీయ నగర్ కాలనీకి చెందిన నంబూరి రామకృష్ణ-సరస్వతి దంపతులు ఆలయ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా రామాలయ అర్చకులు సుదర్శనాచార్యులు గత బహుకరణ దాతలకు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘనంగా ఆహ్వానం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గదను హనుమాన్ విగ్రహానికి అలంకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గాదె కృష్ణారెడ్డి, పెద్దినేని వెంకటేశ్వరరావు, కొల్లా వెంకటేశ్వరరావు, వైయస్ రెడ్డి, చంద్రారెడ్డి, మధు, మల్లయ్య, కోటేశ్వరరావు, సత్తిబాబు, పిచ్చయ్య, తిరుపతిరావు, సోమిరెడ్డి, బుచ్చయ్య, లింగయ్య, తిరుపతి, మాధవరావు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలసిన మహిళా మోర్చ అధ్యక్షురాలు

గార్ల,సెప్టెంబర్4,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు గుండోయిన నాగమణి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావులు గురువారం రాష్ట్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకాల ఏరుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ఆదివాసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మంత్రిని కోరారు. అదేవిధంగా ఏజెన్సీ ఆదివాసిలకు ప్రత్యేక ఆర్మి రిక్రుట్‌మెంట్ నిర్వహించి ఆదివాసి యువతకు ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఐటిడిఏ భద్రాచలం పరిధిలో గిరిజన లా కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు.

## గిరిజన, ఆదివాసిలను విడదీస్తే సహించేది లేదు

మహబూబాబాద్‌టౌన్,సెప్టెంబర్4,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని గిరిజన, ఆదివాసి బిడ్డలను వీడదీస్తే సహించేది లేదని బోడ రవికుమార్ హెచ్చరించారు. గురువారం జిల్లాకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రింకోర్టులో వేసిన పిటిషన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపి సోయం బాబురావులు సుప్రింకోర్టు పిటిషన్ దాఖలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం కలసిమెలసి ఉంటున్న గిరిజన, ఆదివాసిల మధ్య చిచ్చుపెట్టాలని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఎస్టీ జాబితాలో లంబాడీలు 1976లో రాజ్యాంగ బద్ధంగా ఆర్టికల్ 342ద్వారా పొందుపరిచి రిజర్వేషన్లు అనుభవిస్తున్నారన్నారు. షెడ్యూల్ తెగల జాతులందరూ ఐక్యంగా ఉండాలని, విబేదాలు సృష్టించే వార్తలను నమ్మవద్దని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

### సింగరేణిలోని నాలుగు గనులకు

## జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

**-కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జె కే5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే6 గని , ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు.ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై ఛైర్మన్ ,ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం.



### వరస తనిఖీలతో మీసేవ సెంటర్ల నిర్వహకులకు

# ముచ్చెమటలు

## మీసేవ సెంటర్ల వరుస తనిఖీలు

**జిల్లాలో రెండో రోజు కొనసాగిన ఆకస్మిక తనిఖీలు**
**నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవు**
**తహశీల్దార్ రవీందర్,మంగపేట**
**త్వరలో ఏటూరునాగారంలో నూతన ఆధార్ కేంద్రాలు ఏర్పాటు**
**ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : గడచిన రెండు రోజులుగా ములుగు జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ దేవేందర్ మీసేవ సెంటర్లలలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు.ప్రజలకు మెరుగైన సేవలందించాలని లక్ష్యంతో అనుక్షణం కృషి చేస్తున్నారు.ఈ ఆకస్మిక తనిఖీలు కొందరు మీసేవ నిర్వాహకు లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందని తెలుస్తోంది. రెవిన్యూ శాఖ కార్యాలయంలోని ఆర్థిక కార్యకలాపాలకు కొందరు మీసేవ నిర్వాహకులు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నట్టు పుకార్లు వినబడుతున్నాయి. ఈ క్రమంలో ఈ డిస్టిక్ మేనేజర్ చేస్తున్న ఆకస్మిక తనిఖీలతో రెవిన్యూ శాఖలోని కొందరు అక్రమార్కులతో అంటకాగుతున్న నిర్వాహకులకు ఈ తనిఖీలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి.జిల్లాలో రెండో రోజు కొనసాగిన ఆకస్మిక తనిఖీలు.మంగపేట మండలంలోని పలు మీసేవ కేంద్రాలను తహశీల్దార్ రవీందర్ ,ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.మీసేవ కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉండి ఈఎస్డి ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నిర్వహించాలని సూచించారు. మీసేవ, భూభారతి ఇతర అంతర్జాల సేవలను ప్రజలకు అందించాలన్నారు. సిటిజెన్ చాప్టర్,భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, తాహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిని ఆదేశించారు.కళ్యాణలక్మి,జనన మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను అందజేయాలన్నారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే ఆ మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏటూరునాగారం మండల ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి అదనపు కొత్త ఆధార్ సెంటర్ల ని మండల కేంద్రంలలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.



వార్త ఎఫెక్ట్...

## వెంకటాపురం మీ సేవా కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

ప్రభాత వార్త వెంకటాపురం : ప్రభాతవార్త దినపత్రికలో గురువారం ప్రచురితమైన "రెవిన్యూ అధికారుల అండతో మీసేవ నిర్వాహకుల దందా" కథనానికి ప్రజల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది.కొన్ని మీసేవ సెంటర్ల నిర్వాహకులు, మీసేవ కేంద్రాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ సంపాదనకు అడ్డదారులు వెతుకుతున్నారనే ఆరోపణల పై రెవిన్యూ శాఖ యంత్రాంగం దృష్టి సారించింది. ఈ క్రమంలో వెంకటాపురం మండల కేంద్రంలోనిరవి టెక్నికల్ మీ సేవా కేంద్రంలో వెంకటాపురం మండల తహశీల్ధర్ మేడ.వేణుగోపాల్, గిర్ధవార్ విష్ణువర్ధన్ ఆకస్మిక తనిఖీ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా అధికంగా వసూళ్లు చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని మీసేవ నిర్వాహకులను హెచ్చరించారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*నెక్కొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

నెక్కొండ మండలంలోని నెక్కొండ ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవంను చల్లా రగోత్తమ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి



రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ పూలమాల వేసారు. అనంతరం చల్లా రఘోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రుల తర్వాత ఉపాధ్యాయులే గొప్పవారని అయన అన్నారు. తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులందరూ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ని ఆదర్శంగా తీసుకోవాలని, విద్యతో జీవితంలో దేనినైనా సాధించవచ్చని, అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, మాతృ దేవో భవా, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ అని అన్నారు పెద్దలు అదేవిదంగా చిన్నతనం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, పెద్దలను గౌరవించాలని ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, మాలతి, కుమార్, బద్రు, రాజేందర్, గ్రామ ప్రముఖులు మధార్, యాకంతం, భాస్కర్, సారంగం తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

*నెక్కొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా ఎంఈఓ, ముఖ్య అతిథులుగా మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి, తహసిల్దార్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పదిమంది ఉపాధ్యాయులు గౌరవ సత్కారాన్ని పొందారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా చంద్రుగొండ హై స్కూల్ ఉపాధ్యాయులు కే.కృష్ణారావు, అలంకానిపేట హైస్కూల్ ఉపాధ్యాయిని ఏ.రేణుక, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు వి.రాజిరెడ్డి , పాక శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాపురం, ఎం శంకరయ్య, ఎస్‌జిటి ఎంపిపిఎస్ సూరిపల్లి పి.ప్రతాప్ ఎస్జీటీ, ఎంపియూపిఎస్ అమీన్‌పేట బి.బిక్షపతి, నెక్కొండ ,ఎం సంపూర్ణ ఎస్జిటి ఎంపీపీ ఎస్ తోపనపల్లి ,టి.ప్రసాద్ ఎస్‌జిఎస్ పత్తిపాక,బి సరిత, సిఆర్టి కేజీబీవీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని కాంప్లెక్స్‌ల ప్రధాన ఉపాధ్యాయులు, సిఆర్పిలు ఎంఐఎస్ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన సిటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ కాలేజీలో నూతన సిటీ స్కాన్ సెంటర్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిటీ స్కాన్ సేవలను నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అందిస్తుంది అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నారు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, ఆర్డీవో ఉమారాణి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ మోహన్ దాస్, కిషన్ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ప్రభుత్వ డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు

*దుగ్గొండి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. అనంతరం అవార్డు పొందిన ఉపాధ్యాయులను శాలువాలతో మెమోంటోలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు



సమాజానికి మార్గదర్శకులని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులు ఈ.కరుణ, దుగ్గొండి హైస్కూల్, పి.వేణుగోపాల్ తొగర్రాయి, ఆర్.వేణుగోపాల్ ముద్దునూరు, రత్నాకర్‌రెడ్డి గుడ్డేల్గులపల్లి ఎస్.రాజయ్య రేబల్లె, శ్రీవిద్య లక్కమారిపల్లి, కే.సుగుణరాణి పోనకల్, ఈ.కమలాదేవి నాచినపల్లి, గంగాధర్ నాచినపల్లి, కే.సుభాషిణి కేజిబివి దుగ్గొండిలు అవార్డులు పొందారు. ఈ కార్యవక్రమంలో ఎంఇవో ఎస్.వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, భద్రమ్మ, జ్యోతిలక్ష్మి, రామ్మోహన్, ఉపాధ్యాయులు, వీరన్న, రాజయ్య, మహేష్, రావుల దేవేందర్, శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా

*నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ తో కలిసి యూరియా సరఫరాపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం యూరియా సరఫరా ఈ సంవత్సరం నేటితో పోలిస్తే సరఫరా ఎక్కువగానే ఉందని అన్నారు.ఒకటి రెండు చోట్ల సరఫరా కొద్దిగా ఆలస్యమైతే దాన్ని ప్రతిపక్షాలు కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు.యూరియా సరఫరా స్వల్పంగా తక్కువగా ఉన్న మండలాల్లో వెంటనే సరఫరా చేయాలని ఆదేశాలు



జారీచేశారు.ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు సరఫరా కేంద్రాలు, ఫెర్టిలైజర్ సెంటర్ల వద్ద ఉండి పకడ్బందీగా సరఫరా చేస్తున్నారని,మరింత పకడ్బందీగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల వ్యవసాయ విస్తీర్ణం బట్టి యూరియా అందించాలని అన్నారు. ఈ సంవత్సరం మొక్కజొన్న పంట సాగు నియోజకవర్గంలో గణనీయంగా పెరిగిందని, దాదాపు 9 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు పెరిగిందని, మొక్కజొన్న పంటలకు కూడా సరిపడా యూరియా అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఏఓ అనురాధ, ఆర్డీఓ ఉమారాణి,డీసీఓ నీరజ ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు,మండల వ్యవసాయ అధికారులు, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్,పీఏసీ యస్ చైర్మెన్ రమణా రెడ్డి పాల్గొన్నారు.

## మూల రాజిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూల రాజిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని పీసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. రాజిరెడ్డి కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించగా విషయం తెలుసుకున్న శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డిలు గ్రామశాఖ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మృతులు రాజిరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.






## ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలి

### -ఎస్సై వి గోవర్ధన్

*నల్లబెల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

నేడు రేపు జరగబోయే వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక ఎస్సై వి గోవర్ధన్ పేర్కొన్నారు. గురువారం గణపతి విగ్రహాలు నిమజ్జనం చేసే మండల కేంద్రంలోని పెద్ద చెరువు పరిశీలించడంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశీలించిన అనంతరం



మండల ప్రజలకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి ఉత్సవాల నిర్వాహకులు నిమజ్జనం కోసం ముందుగానే వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలని అదే విధంగా ఏసీపీ కేటాయించిన ప్రత్యేక నెంబర్ను వాహనంపై ప్రదర్శించాలన్నారు. ఒక వాహనానికి కేవలం ఒక విగ్రహాన్ని మాత్రమే అనుమతి ఉంటుందని అదేవిధంగా మద్యపానం సేవించి వాహనం నడపరాదని పేర్కొన్నారు. నిమజ్జనం రోజు డి.జె. సౌండ్ లు మ్యూజిక్ సిస్టమ్స్ పూర్తిగా నిషేధమని తెలిపారు. నిమజ్జనం కోసం తీసుకువెళ్లే వాహనాలు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. వాహనాన్ని ప్రార్థన స్థలాల మధ్య రోడ్డు మధ్యలో నిలపరాధన్నారు. ఊరేగింపు మధ్యలో బాణాసంచా పేల్చడం పూర్తిగా నిషేధమని అదే విధంగా బాటసారిలపై కుంకుమ లాంటి రంగులు చల్లరాదన్నారు. పోలీస్ శాఖ సూచించిన సూచనలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం స్నేహపూర్వక వాతావరణం లో జరుపుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీష్షులు అందరిపై ఉండాలి..

### -అన్నదానం మహ ప్రసాదం..

### -గణపయ్య మండపం వద్ద అన్నదానం నిర్వహణ

*కాటారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని మంథని రోడ్ కాలనీ వాసులు ప్రతిష్టించిని గణనాధుని వద్ద గురువారం అయిత శకుంతల దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గణపతి భక్తులు



స్వామి వారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి, ఆశీష్షులు పొంది, తీర్థప్రసాదాలను స్వీకరించారు. అన్నదానం ఏర్పాటు చేసిన అయిత శకుంతల దంపతులను గణపతి భక్తులు ప్రత్యేక ఆశీర్వచనలు చేశారు. అనంతరం గణపతి మండపంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గణేష్ భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ My daughter **RUMAISA AHMED** D/o MOHD AWAIZ, R/o 24-5-238, Fathima Nagar, Darga Road, Kazipet, Hanamkonda Corrected Changed Name as **AMAIRA ANAM** for Purpose of all records.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# విద్యా సామర్థ్యాల పెంచడానికే కృత్యమేళా

**-మహాముముత్తారం**

**తహసీల్దార్ దండు శ్రీనివాస్**

మహాముత్తారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాలు పెంపునకు కృత్యమేళ ఎంతగానో దోహదం చేస్తుందని మహాముముత్తారం తహసిల్దార్ దండు శ్రీనివాస్ అన్నారు. మహాముత్తారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల కృత్యమేళ కార్యక్రమం టీజీ మోడల్ స్కూల్ దొబ్బలపాడు లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ..మహాముత్తా రం మండలంలో విద్యాసామర్థ్యాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టిఎల్ఎం) ద్వారా విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విద్యా బోధన చేసినట్లయితే వారిలో జీవితాంతం ప్రతి అంశం గుర్తు వుంటుందని అన్నారు. విద్యార్థులలో పఠనాసక్తిని మెరుగుపరిచాల్సి న అవసరం ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. మరో



ఆత్మీయ అతిథి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాల బోధనకే పరిమితం కాకుండా పాఠ్యాంశంలో ఉండే పాఠాల ఆధారముగా బోధనను టీఎల్ఎం ద్వారా, వినూత్న పద్ధతుల ద్వారా విద్యార్థులకు వివరించినట్లయితే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. సమావేశంలో సభాధ్యక్షత వహించిన మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..మహాముత్తారం మండలంలోని ఉపాధ్యాయులు శ్రమించి చక్కటి కృత్యమేళ ప్రదర్శించి ఇందులో ఎంపికైనటువంటి వారిని జిల్లాకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నీతి అయోగ్ మండల ఇంచార్జ్ పృథ్వీరాజ్, ములుగుపల్లి, మీనాజీపేట, మహాముత్తారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.సాంబశివరావు, సతీష్, ప్రకాష్, ఏ.సురేందర్, టీజీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తిరుపతి, అజ్మీరా రవీందర్, కామిడి సతీష్ రెడ్డి, జాటోత్ రామ్ సింగ్, ప్రకాష్, రాజశేఖర్, సంపంగి సదయ్య, నాగరాజు తదితరులు పాల్గొనగా కృత్యమేళాలో తెలుగు విభాగంలో ఏం తిరుపతి, గణిత విభాగంలో ఏ రవీందర్, ఈవీఎస్ విభాగంలో సంపత్, ఇంగ్లీష్ విభాగంలో హనుమంతు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించారు. టిఎల్ఎం మేళ ప్రదర్శన విజేతలు తెలుగులో ప్రాథమిక పాఠశాల గొల్లపల్లి, ఇంగ్లీష్‌లో పిఎస్ మహా ముత్తారం, గణితంలో పిఎస్ గొల్లపల్లి, ఈవిఎస్‌లో మహా ముత్తారం, వీరు ప్రదర్శించిన కృత్యాలను జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి అన్నారు. మహా ముత్తారం మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై కృత్యాలను ప్రదర్శించారు. టీజీ మోడల్ స్కూల్ విద్యార్థులు అతిథులు కృత్య మేళ ప్రదర్శనలు పరిశీలించారు.

## తిర్మలాపూర్ ఓటరు లిస్టులో స్థానికేతరులు

**స్థానికేతరులను తొలగించాలని బి ఆర్ ఎస్ నాయకుల డిమాండ్**

చిట్యాల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :

మండలంలోని తిరుమలాపూర్ గ్రామ ఓటర్ జాబితాలో స్థానికేతరుల పేర్లు నమోదు అయ్యాయి. స్థానికేతరుల పేర్లు నమోదు చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రత్యేక కార్యక్రమం చేపట్టి పాదయాత్ర చేస్తున్న నేపథ్యంలో స్థానికేతరుల పేర్లు ఓటర్ లిస్టులో నమోదు కావడం చర్చనీ యాశంగా మారింది. ప్రధానంగా గ్రామంలోని నాలుగో వార్డులో అత్యధికంగా స్థానికేతరుల పేర్లు నమోదు అయినట్లు తెలుస్తోంది. నాలుగో వార్డ్ లో ఓటర్ లిస్ట్ క్రమ సంఖ్య 708 ముత్యాల రంగయ్య, 709 ముత్యాల సరోజన, 710 అనిల్ ముత్యాల, 711 ముత్యాల అనూష, 1461 వంతడుపుల ఇందిరా, 1457 గడ్డం చంద్రకుమార్, 1458 అంబాల దివ్య, 1459 బిక్కనూరి శ్రీలత, 1460 అరవింద్, 1418 లద్దు నూరి నీలమ్మ, 1419 లద్దు నూరి రాజు ఇలా చాలామంది స్థానికేతర్ల పేర్లు నమోదైనట్లు ఉన్నాయని బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ఎండి హజ్రా బేగం శంషుద్దీన్, చేరాల సౌభాగ్య సదానందం లు తెలిపారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో లను వివరణ కోరగా తమకు సంబంధం లేదని తెలిపినట్లు పేర్కొన్నారు. తమ గ్రామంలో జరిగిన ఓటరు జాబితా సవరించి, స్థానికేతరుల పేర్లను తొలగించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తహసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్ బాబు, స్థానిక నాయకులు ఉన్నారు.

## పసుపుతో వినాయకుడిని చేసిన చిన్నారి

రేగొండ సెప్టెంబరు 4 ప్రభాతవార్త :



నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పసుపుతో వినాయకుడి ప్రతిమను తయారు చేసింది మండలానికి చెందిన ఓ చిన్నారి. మండలంలోని గడిపల్లి గ్రామానికి చెందిన సామల తిరుపతి రెడ్డి అనిత దంపతుల కుమార్తె దన్వికరెడ్డి యూట్యూబ్ లో వీడియో చూసి పసుపు వినాయకుడి ప్రతిమ తయారు చేసి పూజలు చేసింది. ఆ ఫొటోస్ ను వీడియోస్ ని సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో వైరల్ గా మారింది. పర్యావరణ హిత వినాయకుడిని తయారు చేసిన దన్వికను పలువురు అభినందిస్తున్నారు. చిన్నారి ప్రతిభను చూసి సోషల్ మీడియాలో అభినందన వెలువడుతున్నాయి.

## శృతి మించితే చర్యలు తప్పవు...!

**-ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు**

**అనుగుణంగా పనిచేయాలే..**

**-కాటారం మండల విద్యాధికారిణీ శ్రీదేవి**

కాటారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలతో పాఠశాలలకు సంబంధించిన బస్సుల యొక్క ఫిట్‌నెస్ సర్టిఫికెట్స్, డ్రైవర్ యొక్క వివరాలు, లైసెన్స్ పాఠశాలల రికగ్నైజేషన్ మీద రివ్యూ మీటింగ్‌ను గురువారం తీసుకున్నారు. ఏ పాఠశాలలకైతే ఫిట్నెస్ లేకుండా బస్సులు నడుపుతారో ఆ యొక్క పాఠశాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాంటి బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి తెలియజేశారు. యు డైజ్‌లో పిల్లల యొక్క వివరాలు నమోదు చేయాలని, ఎవరైతే అలసత్యం వహిస్తారో, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. సమావేశంలో ఆయా పాఠశాలలకు సంబంధించిన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-కాటారం డిఎస్పీ సూర్య నారాయణ**

**-బందోబస్తులో 250 మంది పోలీస్ సిబ్బంది**

**-కాళేశ్వరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లు పూర్తి..**

కాళేశ్వరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కాళేశ్వరంలో వినాయక నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లను సమీక్షి ంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ..కాళేశ్వరం గోదావరి నదిలో వినాయక నిమజ్జనం నిమిత్తం జిల్లా నుండి 5గురు సిఐలు, పది మంది ఎస్సైలు, 250 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొనడం జరుగుతుందని, వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం కొరకు కాళేశ్వరం గోదావరి నదిలో నిమజ్జనం చేయుటకు వచ్చే భక్తులు పోలీస్ సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, వాహనలకు డిజె సౌండ్ బాక్స్ లాంటివి పెట్టకుండా ఉండాలని, వెహికల్స్ కండిషన్‌లో ఉండేటట్లు, త్రాగి వాహనం నడపకూడదని, వాహనం డ్రైవర్ సీనియర్ డ్రైవర్‌గా ఉండేటట్లు చూసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మహదేవ్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణపయ్య దీవెనలు అందరిపై ఉండాలి

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు**

మహముత్తారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం కేంద్రంతో పాటు కొర్లకుంట, యామన్‌పల్లి, వజినేపల్లి, స్థంభంపల్లి(పిపి), ములుగుపల్లి గ్రామాల్లో ప్రతిష్టించిన వినాయక మండపాల్లో గల గణనాథులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పాడి పంటలు పండి, ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిఢవిలాల్లని ఆకాంక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిచర్ల ఓపెన్ కాస్ట్‌కు 5-స్టార్ రేటింగ్ అవార్డు

మల్హర్‌రావు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త




టీజి జెన్‌కో యొక్క తాడిచర్ల-1 ఓపెన్ కాస్ట్ బొగ్గు గని 2023-24సంవత్సరానికి 5-స్టార్ రేటింగ్ అవార్డును గెలుపొందినట్లు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. స్టార్ రేటింగ్ అవార్డు వేదిక సందర్భంగా టీజి జెన్‌కో యొక్క తాడిచర్ల-1 ఓపెన్‌కాస్ట్ గని 2023-24 సంవత్సరానికి భారతదేశంలోని బొగ్గు గనుల వార్షిక రేటింగ్‌లో 5-స్టార్ రేటింగ్‌ను పొందిందని తెలిపారు. బొగ్గు తవ్వకంలో దాని ఆదర్శప్రాయమైన పనితీరు, అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి ఉండటంతో ఓపెన్‌కాస్ట్ గనుల విభాగంలో 5-స్టార్ అచీవర్స్ బహుమతిని పొందిందని తెలిపారు. ఈస్టార్ రేటింగ్ అవార్డు వేడుకను భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ 4న ముంబైలోని ట్రైడెంట్ హోటల్‌లో నిర్వహించింది. ఈ అవార్డును కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే ప్రధానం చేశారు. ఈ అవార్డును టీజీ జెన్‌కో తరపున బి.నాగ్య డైరెక్టర్(బొగ్గు, లాజిస్టిక్స్), ఛీఫ్ ఇంజనీర్ సి.జీవ కుమార్, జనరల్ మేనేజర్(బొగ్గు, వాణిజ్య) పి.మోహన్ రావు సగర్వంగా అందుకున్నట్లు ఏఎంఆర్ ప్రకటించింది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-వైద్యాధికారి డాక్టర్ సందీప్ కుమార్**

మహముత్తారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మహాము త్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామములో గురువారం వైద్యధికారి డాక్టర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిభిరంను ఏర్పాటు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతతూ..ప్రతి ఒక్కరు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని వారికీ సూచించారు. గ్రామంలో 52మందికి ఓపి చూసి, పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణి చేసారు. గ్రామంలో తిరిగి, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఇంటి చుట్టూ దోమలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. డాక్టర్ దీప్తి, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ఏఎన్ఎంలు సులోచన, సుజాత, జ్ఞానేశ్వరి, ఆశ వర్కర్లు సుజాత ,కవిత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గురువులకు ఆదర్శం ఈ గురువు కాని గురువు

**- మూసమహ్మద్ ఉచితవిద్య సేవ**

**-నేడు గురుపూజోత్సవం**

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

వృత్తి ప్రభుత్వ వైద్యరంగంలో ఉద్యోగం, ప్రవృత్తి ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేయడం ఆయనకు ఎంతో ఇష్టం ప్రతి నెల లక్షల రూపాయలు వేతనం పొందుతూ విద్యార్థులకు ఆశించిన మేర విద్యాబుద్ధులు నేర్పలేని ఉపాధ్యాయులు ఉన్న ప్రస్తుత సమాజంలో వైద్యశాఖలో చిన్న ఉద్యోగం చేస్తూనే ఖాళీ సమయం దొరికినప్పుడల్లా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ తన సేవా నిరతిని చాటుకుంటున్న మూసమహ్మద్ ఉచిత విద్యాసేవ కోట్లల్లో ఒకరికి సాధ్యమయ్యే మహోన్నత దానంగా భావించవచ్చు. వివరాల్లోకి వెళితే నర్సంపేట పట్టణానికి చెందిన మూస మహ్మద్ అనే ప్రభుత్వ ఉద్యోగి విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ ఎంతో మంది విద్యార్థులకు వెలుగులు నింపుతున్నారు. గురువు అనగానే మన కండ్ల ముందుకు వచ్చే ప్రతి రూపం, జ్ఞానాన్ని పంచేవారు మాత్రమే కాదు. జీవన మార్గాన్ని చూపించే మహోన్నతులు అలాంటి గొప్ప గురువులలో గురువుగాని గురువుగా మూస మహ్మద్ ఒకరని చెప్పవచ్చు. గణితం అనగానే చాలా మంది విద్యార్తులకు భయమే కాని మూసమహ్మద్ బోధనలో గణితం విద్యార్థులకు ఎంతో సులభం అవుతుంది. ఆత్మవిశ్వాసాన్ని నింపే శాస్త్రంగా ఆయన బోధిస్తున్నారు. పదో తరగతి మొదలు ఇంటర్మీడియట్, డిగ్రీతో పాటు పీజీ విద్యార్థులకు ఉచితంగా క్లాసులు చెబుతున్నారు. ఉదయం, సాయంత్రంతో పాటు ఆదివారాలలో విద్యార్థులకు గణిత బోధన చేస్తున్నారు.





ఇతని బోధనతో విద్యార్థులు సైతం అద్భుతమైన ఫలితాలు సాధించారు. బీకాం విద్యార్థుల్లో వందకు వంద మార్కులు సాధించిన వారు ఉండగా డిగ్రీ బీఎస్సీ గణిత విభాగంలో మొదటి రెండవ సంవత్సరాల్లో వందకు వంద శాతం సాధించిన వారు ఉండగా చివరి సంవత్సరంలో సైతం గణితంలో వంద మార్కులకు గాను 93 మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నారు. మూస మహ్మద్‌ను విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఇప్పటి వరకు 111 సార్లు సన్మానించారు. మూస మహ్మద్ కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. అనేక మంది విద్యార్థులకు పరీక్షా రుసుములు చెల్లించడం, బట్టలు, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు ఇవ్వడం, బస్సు పాస్‌లకు డబ్బులు అందించడం వంటి సహాయ సహకారాలు అందిస్తున్నారు. అదేవిధంగా ఓ పేద విద్యార్థికి చెందిన ఇల్లు వర్షంలో కూలినప్పుడు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. మరో విద్యార్థి ఇల్లు షాట్‌సర్క్యూట్ పూర్తిగా దగ్ధమైనందున ఆ కుటుంబానికి అవసరమైన సామాగ్రిని కొని అందించారు. ఇతని సహకారం వల్ల ఎంతో మంది విద్యార్థులు విద్యాబోధనతో పాటు ఆర్థిక సహాయాన్ని కూడా పొందుతున్నారు. మూస తన ఉద్యోగం రిటైర్మెంట్ అయిన కూడా జీవితం మొత్తం పేద విద్యార్థులకే అంకితం చేస్తానని తాను టీచర్, లెక్చరర్‌గానే కాకుండా ఒక ప్రొఫెసర్‌గా పిలిపించుకోవాలనే కోరిక ఉందన్నారు. ఉచిత విద్య సేవ చేయడం వల్ల మన ఊరు, మన జిల్లా మన రాష్ట్రమే కాక దేశం కూడా ముందంజలో పోవడానికి విద్యార్థులే నేటి భారత భావి



పౌరులుంటున్నాడు. ప్రస్తుత రోజుల్లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేసి కోట్లు కూడబెట్టుకుంటున్నప్పటికి మూసమహ్మద్ లాంటి వారు మాత్రం విద్యా సేవ చేస్తూ పేద విద్యార్థుల భవిష్యత్ కోసం చిరస్మరణీయంగా చెప్పుకోవచ్చు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు పూర్వ విద్యార్థులు సన్మానించడం కోసం ఎంతో ఉత్సాహం చూపుతున్నారంటే ఆయన సేవా నిరతి ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు. మూసమహ్మద్‌ను ఆదర్శంగా తీసుకొని పలువురు విద్యార్థుల భవిష్యత్ కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు

**-డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్**

నెక్కొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని నర్సంపేట డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండలంలోని బొల్లికొండ గ్రామంలో గురువారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు నర్సంపేట మెడికల్ కళాశాల నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె కరుణాకర్, ఎండి డాక్టర్ ఆర్ ఆది లక్ష్మీ నారాయణ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ సాదిక్, హౌస్ సర్జన్ డాక్టర్ డాక్టర్ ఏ రాహుల్ అలాగే అలంకానిపేట నెక్కొండ వైద్యాధికారులు డాక్టర్ అఖిల్, డాక్టర్ సుమన్‌లు సుమారు 110 మందిని పరీక్షి ంచారు. అవసరమైన వారందరికీ హైపర్ టెన్షన్ డయాబెటిస్ తదితర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కాగా వైద్య శిబిరంలో పాల్గొన్న నర్సంపేట డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదు అన్నారు ఏమాత్రం ఆరోగ్యం బాగు లేకున్నా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వైద్య సేవలు పొందాలన్నారు అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు కాగా వైద్య సిబ్బంది నిరంతరం గ్రామాల్లో తిరుగుతూ ఇంటింటా ఫీవర్ సర్వే చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద సూపర్వైజర్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ డి.ఎస్ రెడ్డి, గ్రామానికి చెందిన సామాజికవేత్త బానోతు రమేష్ నాయక్ వైద్య సిబ్బంది ప్రవళిక, సుజాత, పంచాయతీ కార్యదర్శి పెంటయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ లక్ష్యానికి కోచింగ్ సెంటర్ల తూట్లు

**-త్వరలో నిర్వీర్యం కానున్న ప్రభుత్వ పాఠశాలలు...!**

**-ప్రవేటు పాఠశాలలతో కుమ్మక్క అవుతున్న కోచింగ్ సెంటర్లు**




నల్లబెల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతోపాటు అన్ని సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయికి సమానంగా ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి వాటికి అనుగుణంగా అనుభవం అంకితభావం అర్హత గల ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచినప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రుల లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం లేకపోవడం బాధాకరం. ఇదిలా ఉంటే మరో పక్క ఈ మధ్యకాలంలో నవోదయ. మహాత్మ జ్యోతిరావు పూలే. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు. తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలలో అర్హత సంపాదించేందుకు మేము మీ పిల్లలకు కోచింగ్ అన్ని విధాలా ఇస్తామని కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిచే విధంగా కొన్ని కోచింగ్ సెంటర్లు ప్రవేటు పాఠశాలలతో కుమ్మక్కై కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థులను ప్రవేటు పాఠశాలలకు చేర్పించడం లాంటి తంతు రహస్యంగా కొనసాగడం బాధాకరం. తరచూ ప్రజల్లో ఈ తంతు వినిపిస్తున్న సంబంధిత శాఖ చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటని పలు ఉపాధ్యాయ సంఘాల తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థి సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ప్రభుత్వం అందరికీ ఉచిత విద్యా వైద్యం అందించాలని గొప్ప సంకల్పంతో అటు ఆరోగ్య శ్రీ పథకం ఇటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల బలపేతం ఎప్పటికప్పుడు చేస్తున్నప్పటికీ ఇంకా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం రాకపోవడం శోచనీయమని పలువురు విద్యావంతులు.మేధావులు. పేర్కొంటున్నారు. కోచింగ్ సెంటర్లను నియంత్రించాలి.. నవోదయ.తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలు. జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో సీటు సంపాదించాలంటే రాత పరీక్ష ద్వారా ఉత్తీర్ణత కావలసి ఉంటుంది. దీంతో మేము విద్యార్థులకు పైన సూచించిన ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలోని అర్హత సంపాదించేందుకు తగిన కోచింగ్ ఇస్తామని నమ్మించి పుట్టగొడుగుల్లా పుట్టుక వచ్చిన కోచింగ్ సెంటర్లు ప్రభుత్వ. సంబంధిత విద్యాశాఖ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. విద్యార్థులను ప్రవేటు పాఠశాలల్లో చేర్పించి చేతులు దులుపుకుంటున్నారు. అర్హత లేని ఉపాధ్యాయులతో పాటు అనుమతులు లేకుండా నిర్వహించే ప్రవేట్ పాఠశాలల్లోని చదివిన విద్యార్థులకు టి సి (ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్) విషయంలో ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుందని విద్యా నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి ప్రవేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ఉన్నత చదువుల్లో ఉద్యోగ అవకాశాల్లో ఇబ్బందులను ఎదుర్కొక తప్పదని విశ్లేషకులు పేర్కొన్నారు. ఇలా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఏముంది సుద్ద దండగ అంటూ నమ్మించి వారి స్వలాభం కోసం విద్యార్థులను ప్రవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను టార్గెట్ చేస్తున్నారు.ఇలా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదవకుండా ప్రవేట్ పాఠశాలలో చేర్పించడానికి కోచింగ్ సెంటర్ల పేరుతో దందా నడిపిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు పుట్టగొడుగుల్లా పుట్టుక వచ్చిన కోచింగ్ సెంటర్లను సంబంధిత విద్యాశాఖ ఉన్నదా అధికారులతో పాటు ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని మేధావులు, విద్యార్థి సంఘాలు నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పారిశుద్ధ్య కార్మికుని ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**చనిపోయిన మైదం మహేష్**

**కుటుంబానికి 50 లక్షల**

**ఎక్స్గ్రేషియా ప్రకటించాలి**

**బిఆర్ఎస్ పార్టీ ములుగు**

**నియోజకవర్గ ఇంచార్జి**

**బడే నాగజ్యోతి**

ములుగు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :

పారిశుద్ధ్య కార్మికుని ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈ మేరకు గురువారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ వద్ద చనిపోయిన మైదం మహేష్ కుటుంబ సభ్యులతో, పారిశుద్ధ కార్మికులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికునికి గత ఐదు నెలల వేతనం అందదం లేదని కూతురికి వైద్యం చేయడానికి చేతిలో చిల్లి గవ్వలేదని కుటుంబ పోషణ భారంగా



మారిందని, అధికారులకు మొరపెట్టుకున్నా కూడా తనను పట్టించుకోవడం లేదని మైదం మహేష్ మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమైన విషయమని బడే నాగజ్యోతి తెలిపారు. తోటి కార్మికులతో కలిసి ప్రతిరోజు పనిచేసేవాడని, తనకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, తన జీతంతోనే తన కుటుంబం గడుస్తుందని తనకు వేతనం రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నానని నాకు రావాల్సిన 5 నెలల వేతనం చెల్లించాలని గత కొన్ని రోజుల నుంచి కోరుతున్న కూడా అధికారులు పట్టించుకోలేదని అతని మృతి కారణం అధికారులేనని, మృతికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు చెల్లించడం లేదని కార్మికులు మంత్రి సీతక్కని కలిసి వినతి పత్రం అందించిన కూడా అధికారులు పట్టించుకోవడం లేదని బడే నాగజ్యోతి ఆరోపించారు. చాలీచాలని జీతాలతో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు రాకపోవడం తో మనస్థాపానికి గురవుతున్నారని ఆ శాఖకు మంత్రియైన సీతక్క ఇప్పటికైనా స్పందించాలని ఆమె కోరారు. చనిపోయిన మైదం మహేష్ కుటుంబానికి ఉద్యోగం తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, వారి పిల్లలకు చదువు ప్రభుత్వమే భరించాలని ఆమె కోరారు. ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద్ నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి, దుర్గం రమణయ్య, పోరిక విజయరామ్ నాయక్, కోగిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి, గొర్రె సమ్మయ్య, బైకాని సాగర్, గరిగే రఘు, మెరుగు సంతోష్, మూదం సాగర్, భూక్య అమర్ సింగ్, ఒడెల శరత్ కుమార్, దూడబోయిన శ్రీనివాస్, ఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ములుగులో పారిశుద్ధ్య కార్మికుని ఆత్మహత్య

**ఆరు నెలల వేతనం రాకపోవడంతో**

**మనస్తాపం చెంది ఆత్మహత్య**

**మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా**

**రూ.50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని సిబ్బంది డిమాండ్**

**మహేష్ మృతికి బాధ్యులైన ఇద్దరు అధికారుల సస్పెన్షన్**

ములుగు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :



ములుగు గ్రామపంచాయతీ ప్రస్తుత మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికునిగా పనిచేస్తున్న మైదం మహేష్ బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇప్పటికీ ఆరు నెలల వేతనము ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడిన ఆయన ఆత్మహత్యకు పాల్పడడం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ములుగు మండలం మాధవ రావు పల్లి గ్రామానికి చెందిన మహేష్ గత ఎనిమిది సంవత్సరాలుగా పారిశుద్ధ కార్మికులుగా ములుగు పంచాయతీ (మున్సిపాలిటీ) లో పనిచేస్తున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్న మహేష్ కు అప్పటి పంచాయతి కార్యదర్శి రఘు, ప్రస్తుత బిల్ కలెక్టర్ కిరీటి వేతనం చెల్లించడంలో ఇబ్బందులకు గురి చేశారని, దీనితో ఆర్థిక ఇబ్బందులు తాళలేక, కుటుంబాన్ని పోషించుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఒక పారిశుద్ధ కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడడం ములుగు జిల్లా కేంద్రంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. మహేష్ మృతదేహంతో కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ములుగు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న మైదం మహేష్ ఆత్మహత్యకు పాల్పడడంతో ఆ కుటుంబం వీధిపాలైంది. మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల నుండి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, రూపాయలు 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని తోటి పారిశుద్ధ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కాగా మహేష్ కు వేతనం చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అప్పటి పంచాయతీ కార్యదర్శి రఘు, ప్రస్తుతం మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న కిరీటి లను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సస్పెన్షన్ చేశారు.

## శివ శివా,,,,శివరాం సాగర్ చెరువయ్యా,,!!

**ప్రమాదం అంచున మేడారం చెరువు**

**కుండపోతవర్షాలకు తూమువద్ద బుంగపడె**

**నీరంతావృథాగా పోతుండెని రైతుల ఆరోపన**

**అధికారులు మరమ్మత్తులు**

**చేపట్టకని బుంగపడె**

**రైతులె జెసిబి తొ బుంగను పూడ్చుకునె**

మేడారం ప్రభాతవార్త సెప్టెంబర్ 04

శివ శివా,,,,శివరాం సాగర్ చెరువయ్యా,,,ప్రమాదంలో ఉంది. కాపాడవయ్యా అనిరైతులు శివయ్యను కోరుతున్నారు. ఆ శివయ్య అయినా కనికరించి అధికారులను పంపిస్తాడని వేడుకున్నట్లు తెలిపారు. మేడారంలోని శివరాంసాగర్ చెరువు తూమువద్ద బుంగపడింది. ప్రమాదం అంచుల్లో ఉందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.



వారంరోజులుగా కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. చెరువు కట్టంతా మెత్తబడింది. రెండెండ్లకాలంగా చెరువు కట్ట, తూము మత్తడి మరమ్మత్తులు లేకపోయింది. అదికారులు దృష్టికి తీసుకుపోతె అధికారులు సందర్శించి పరశీలించారు. మరమ్మత్తువనులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి వంపించినట్లు తెలిపారు అవిరాగానె పనులు చేయించుతామని అధికారులు రైతులకు చెప్పారు. వారంరోజులుగా వర్షాలు కురుస్తున్నాయి వరదపెరగడంతొ తూమువద్ద బుంగపడింది చెరువునీళ్లన్ని రోడ్డుకు వస్తుండ టాన్ని గ్రామస్తులు చూసిరైతులకు తెలిపారు. రైతులుచెరువు దగ్గరకు వెళ్లిచూడగా తూముగుండా బయటకు వృథాగా పోతుంది. ఈవిషయాన్ని గమనించిన రైతులు జె సి బి మిషన్ తీసుకొచ్చి బుంగను పూడ్చివేయించారు. ప్రస్తుతానికి నీరుపోకుండా ఆపగలిగామని తెలుపారు.ఆయకట్టు కిందసాగుబడి అయ్యే పోలాలు 150 ఎకరాల దాకపంటలు సాగుచేస్తున్నారు. ఈచెరువు నీళ్ల ఊరట్టం శివారు దాక పోతాయని రైతులు తెలిపారు. ఇప్పుడు చెరువులోని నీరుబుంగద్వార వృథాగా బయటకు పోతెవంటలు పొట్టదశకు వచ్చినక్రమంలో నీరుకావలసి వస్తుందన్నారు. నీరందక పోతెచేతికొచ్చిన పంట ఎండిపోతుందని తెలిపారు. పంటలపై ఆదారపడిన ఎన్నోరైతుల కుటుంబాలు నష్టపోవలసి వస్తుందన్నారు. చెరువుపై దృష్టిపెట్టిన వాళ్లులేరని అన్నారు.

# పసర రామాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**ఆరు, ఏడు, తొమ్మిదవ వార్డులలో అన్నదాన**

**కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ ఐ**

గోవిందరావుపేట ప్రభాతవార్త

పసర నాగారం, గణపతి నవరాత్రులు తొమ్మిదవ రోజు గురువారం ఆలయ వద్ద రామాలయ కమిటీ సభ్యులు(1000) మందికి అన్న ప్రసాదన వితరణ చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, ఐదవ, వార్డులో కౌండిన్య గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, జక్కు రణదీప్ గౌడ్, శోభన్ గౌడ్, ఏర్పాటుచేసిన, కార్యక్రమానికి విచ్చేసిన పసర ఎస్సై అచ్చు కమలాకర్ అన్నప్రసాదరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ఆరవ వార్డులో, గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వార్డులో ఉన్న మహిళలు, పురుషులు, యువత. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఉప్పు తల భూదేవమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు కలిసి, అలాగే కమిటీ సభ్యుల సహకారంతో ఘనంగా అన్నప్రసాధన వితరణ చేశారు. మేడారం వెళ్లే రోడ్డ



తొమ్మిదవ వార్డు, మెద్దులగూడెం రాంపూర్ పదో వార్డ్, కోట గడ్డ, గోవిందరావుపేట, చల్వాయి,తదితర గ్రామాల్లోని గణపతి నవరాత్రుల్లో ఎనిమిది రోజు బుధవారం గణపతి రోజు అవడంతో మండపాల్లోమహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు, మండపాల్లో మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పసర రాంపూర్ మెద్దులగూడెం రోడ్డులో ఓ.గం.గణేశా యూత్ రాంపూర్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద అనిశెట్టి రామకృష్ణ దంపతులు, ఓ గం గణేశా రాంపూర్ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.పసర రాంపూర్ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, ఐష్టఐశ్వర్యాలతో జీవించాలని వారు కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6, 7,9,10 వార్డులలో గణపతి ఉత్సవాల కమిటీ సభ్యులు, మేడారం రోడ్లో ఉన్న వ్యాపారస్తులు, మాజీ జెడ్పిటిసి ఉప్పు తల కోటి, దిడ్డి మోహన్ రావు, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, జక్కు రాజు, బొమ్మగాని శోభన్ గౌడ్, బొమ్మగాని జాని, జక్కు శోభన్ గౌడ్,ఉప్పు తల నాగరాజు, జక్కు రణదీప్ గౌడ్,వంకినేని శ్రీనివాసరావు, కృష్ణ,జక్కు బిక్షపతి, ఉప్పు తల ప్రసాద్, బద్దం జనార్దన్ రెడ్డి, సప్పిడి యాదిరెడ్డి, బత్తుల సునీల్, ఉప్పు తల కోటేశ్వరావు, సుధాకర్, గండికోట గోపి, వెలిశాల సంపత్ రావు, ఉప్పు తల శ్రీనివాస్, గండికోట శీను, సులుగూరి మల్లారెడ్డి, వ్యాస శ్రీనాథ్, యాస వీరారెడ్డి, బైరి మహేందర్ రెడ్డి, అన్నపూర్ణ, మోనిక, పద్మ, మమత, బైరి నరేష్, ఓం గం గణేశా యూత్, కమిటీ అధ్యక్షుడు కుంట సంతోష్, అనిశెట్టి సందీప్, ఉపాధ్యక్షుడు రాకేష్,సిద్ధు సాయి, రాజు, రాహుల్, రోహిత్, హరి ప్రసాద్, భగత్, వరుణ్ తేజ, కుంట రవి, బొజ్జ వెంకటేష్, రొండి అరుణ్, గజ్జి గణేష్,శక్తి యువజన సంఘం సభ్యులు ముప్పు భాను, తీగల సందీప్, ధూపాటి నగేష్, గణేష్, సురేష్, సురేందర్, ధూపాటి సంతోష్, కడారి రమేష్, సారయ్య, సంజీవరెడ్డి, గౌరవ అధ్యక్షులు, మద్ది అనంతరెడ్డి,ముప్వా రామారావు, పాపన్న చంద్రం, సంధ్య,యాస పూలమ్మ, పన్నాల వజ్రమ్మ, యానాల ఉపేంద్ర, ఈ కార్యక్రమంలో రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ముద్ద బోయిన రాము, ఏ కుల ధనంజయ,బుర్ర వేణు గౌడ్, డాక్టర్ కుమారస్వామి జయ దంపతులు, దేవక నాగరాజు, మెరుగు మురళి గౌడ్, చామర్తి రమేష్,బండి మణికంఠ, జీవంజీ జనార్దన్, బైరెఅభిలాష్, కొండ విజయ్,రాకేష్, గండు రాంబాబు గౌడ్, చల్ల లక్ష్మణ్ వేముల కృష్ణ, ప్రతి శనివారం మన గుడి కార్యక్రమంలో మహిళ భక్తులు ముద్దబోయిన రమ, మమత, ఏ కుల లక్ష్మి, ఉమా, కీర్తన మోనిక, స్వరూప, అనిత, భవాని, సరిత,సుమలత,సౌమ్య అశ్విని,ప్రేమలీల,వరలక్ష్మి, విజయలక్ష్మి, కోమల,సరస్వతి కోటేశ్వరి,మహిళా గ్రూప్, రామాలయం గుడి వద్ద ప్రసాదాన్ని వితరణ చేస్తున్నారు. సామ సమక్క, వెలిశాల ధనమ్మ, వేములపల్లి ఉష, గణేష్, సురేష్,సంపెల్లి రాములమ్మ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జాగృతి కవిత వెంట నడిచేది ఎవరు ?

**వెనుకడుగు వేస్తున్న**

**జాగృతి నాయకులు ?**

**కవితకు నాటి వైభవం**

**నేడు ఉండేనా ?**

**సొంత రాజకీయ పార్టీ పెట్టెనా ?**

ములుగు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :

జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, బిఆర్ఎస్ నుండి ఇటీవల బహిష్కృతరాలైన కల్వకుంట్ల కవిత వెంట ములుగు జిల్లాలో ఎవరు ఉంటారని చర్చ జరుగుతుంది. గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు, కెసిఆర్ కూతురుగా కేటీఆర్ చెల్లెలుగా ఉన్న కవితకు ప్రస్తుతం టిఆర్ఎస్ నుండి సస్పెన్షన్కు గురైన తర్వాత ఆమెకు అంత గుర్తింపు ఉంటుందనేది ప్రశ్నార్థకం ? తెలంగాణ ఉద్యమం నాటి నుండి కల్వకుంట్ల కవిత జాగృతిని స్థాపించి బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చింది. ఈ క్రమంలో జాగృతిలో ఆమెకు ములుగు జిల్లాలో అభిమానులు ఉన్నారు. గత పది ఏళ్ల నుండి జాగృతి పేరు మీద కొంతమంది జిల్లా పదవుల్లో కొనసాగుతూ ఆమె పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. అయితే ఇటీవల టిఆర్ఎస్ పార్టీలో చోటు చేసుకున్న పరిణామాల కారణంగా కేసీఆర్ టిఆర్ఎస్ రాష్ట్ర ముఖ్య నాయకులతో చర్చించి ఆమెను పార్టీ నుండి బహిష్కరించారు. ఈ క్రమంలో కవిత విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కెసిఆర్, కేటీఆర్ ల ను మినహాయించి హరీష్ రావు, సంతోష్ రావులపై విమర్శన అస్త్రాలను సందించారు. అయితే ఆమె సస్పెండ్ కు గురైన నాటి నుండి ములుగు జిల్లాలో ఆమె అనుయాయులు గా చెప్పుకుంటున్న కొంతమంది నాయకులు ఎవరు కూడా ఆమెకు మద్దతుగా నిలబడలేదనేది



అర్థమవుతుంది. గతంలో కల్వకుంట్ల కవిత ములుగు జిల్లా కేంద్రానికి ఇటీవల రెండుసార్లు వచ్చినట్లుగా తెలుస్తుంది. ఆ సందర్భంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ములుగు జిల్లా ముఖ్య నాయకులు ఆమెకు సాగర స్వాగతం పలికి, మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం తెలంగాణ ర్నాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ లో నెలకొన్న పరిణామాల దృష్ట్యా ఆమెకు జిల్లాలో అంతా గా ప్రాముఖ్యత లభించకపోవచ్చుననేది పలువురు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. కాగా కవిత ఏ రాజకీయ పార్టీలోకి వెళ్ళనని ప్రకటించింది. అలాగే తాను సొంత పార్టీ ఏర్పాటు చేస్తాననేది కూడా ప్రకటించలేదు. ఒకవేళ సొంత పార్టీ పెడతానని ప్రకటించిన కూడా ములుగు జిల్లా నుండి టిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎవరు కూడా ఆమె వెంట నడిచేందుకు సుముఖంగా లేరు అనేది తెలుస్తుంది.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రభాత వార్త వాజేడు

మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో భారత మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్(సెప్టెంబర్5) జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు జ్యోతి ప్రజ్వలన చేసి, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ విద్యారంగానికి భారత జాతికి చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులను పూలమాలలతో, బొకేలతో శాలువాలతో సన్మానించి భక్తి శ్రద్ధలను చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య, వెంకట రమణ, రంగు ఆనంద్, నూనావత్ శ్రీకాంత్, కంచు ప్రభాకర్, తెల్లం రాజ్యలక్ష్మి మ్మ, షిండే రాజేష్, కోకిల శ్రీరంగం, జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి మీద జరంత పైలం

**లారీ కింద చితికిన బాలుడు**

గోవిందరావుపేట ప్రభాతవార్త

గురువారం 163 జాతీయ రహదారి మీద నడిచే, వాహనాలు నడిపే సమయాన ఎంతో శ్రద్ధగా మసులుకుంటేనే ప్రాణాలకు ముప్పు రాకుండా ఉంటదని కొంచెం అశ్రద్ధ వహించిన నిమిషం వ్యవధిలోనే ప్రాణం రహదారి మీద గాల్లో కలుస్తాదని, అది అందరికీ తెలిసిన విషయమే. గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన నాలుగేళ్ల సాయి హర్ష బాలుడు ముద్దు ముద్దు మాటలు చెబుతూ ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల నలభై నిమిషాల వరకు అరచేతిలో ఉన్న అబ్బాయి ఒక్క నిమిషం లో చిటికెన వేలు విడిచినందుకు రహదారి మీద లారీ కింద చితికిపోయిన చిన్నారి పసి ప్రాణం. అప్పటిదాకా అమ్మ ఒడిలోనే ఉన్న చిన్నారి తాత చిటికెన వేలు పట్టుకొని బయటికి వెళ్లిన అబ్బాయి తిరిగి మరలా ఇంటికి ఎప్పుడు వస్తాడు అని ఎదురు చూస్తున్నా అమ్మ ఆశలు ఆడి ఆశలు అయినాయి. చిటికెన వేలు విడిచిన చిన్నారి రాధారి మీద ఉన్న డివైడర్ దాటుతూ ఎదురుగా వస్తున్న లారీని గమనించకపోయేసరికి లారీ టైర్ల కింద పడి నుజ్జు అయిన పిల్లాడి శరీర భాగాలను చూసి ప్రమాదం జరిగిన చోట కుటుంబ సభ్యుల రోదనలు చూస్తుంటే ప్రమాద స్థలంలో చుట్టు ఉన్న వారికి కూడా కళ్ళు చెమ్మగిళ్ళే లాగా కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు ఉన్నాయి. జాతీయ రహదారి మీద నడిచే సమయాన, వాహనాలు నడిపే సమయాన జాతీయ రహదారి మీద జరంత భద్రంగా ఉండాలని పలువురు అంటున్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే సంఘటన స్థలానికి పసర సీఐ దయాకర్, ఎస్సై అచ్చ కమలాకర్ వారి బృందంతో ప్రమాద స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి, ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని బాలుని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి సంఘటన స్థలాన్ని పరిశీలించి, చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలు తనిఖీ చేసి ప్రమాదం ఎలా జరిగింది సంబంధిత వివరాలు తెలియజేస్తామన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రత ఏర్పాట్లు

మేడారం ప్రభాతవార్త సెప్టెంబర్ 04

వినాయకనిమజ్జనం రోజున పటిష్టభద్రత ఏర్పాట్లు చేసినట్లు పస్రా సి ఐ ,తాడ్వాయి ఎస్సై లు తెలిపారు. మండలం పరిదిలోని కాటాపురం ఏరియలో గ్రామపంచాయితీల వారిగా అవగాహన సదస్సులను గురువారం నిర్వహించారు. వినాయక మండపంలోనుంచి పెందలాడెదేవుడిని ఊరేగించి చెరువుల్లో నిమజ్జనం చేసెసమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మండలంపరిదిలోని కాటాపురం పెద్దచెరువు, దామెరవాయిలోని ఊరచెరువు, బీరెల్లిలోని ఊరచెరువు, తాడ్వాయిలోని కుంట, మేడారంలోని శివరాంసాగర్ చెరువు, జంపన్నవాగు ఈవిదంగా



చెరువుల వద్దజాగ్రత్తలు పాటించాలన్నారు. యువకులు అజాగ్రత్తగా వ్యవహరిస్తె మరుసటిరోజు కఠినచర్యలు ఉంటాయన్నారు. నార్లాపురం, మేడారం ఏరియాలలో జాగ్రత్తగా నిమజ్జనం చేయాలన్నారు. అవాంచనీయ సంఘటనలు జరిగితె మీరాదేవి వహించాలన్నారు. అందరు సహకరించి నిమజ్జనం ప్రశాంతంగా జరపాలని సూచించారు. ప్రతీగ్రామంలో చెరువు వద్దపోలీసులు ఉంటారని తెలిపారు. వినాయకనిమజ్జనంలొ డి జె లు రీసౌండ్ పెట్టిప్రజా జీవనానికి భంగంకలిగిస్తె కఠినచర్యలు తప్పవన్నారు యువకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అతి ఉత్సాహం ప్రదర్సించి గొడవలకు దారితీసెవిధంగా పాల్పడితె బాద్యులు అవుతారన్నారు. పోలీసు సిబ్బంది గ్రామస్తులు, యువకులు గ్రామపంచాయితీ సిబ్బంది కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

## గొడవలు వద్దు..రాజీ మార్గమే ముద్దు..

**వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



గొడవలు వద్దు రాజీ మార్గమే ముద్దు అని వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాదాలు పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయని, కలిసుండాలని నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయని అన్నారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నేటి నుండి ఈ నెల 13వ తేదీ వరకు ములుగు కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉందని, కావున కేసులను కాంప్రమైజ్ చేసుకోవాలని పోలీసులు కోరుతున్నారు. ఈ మేరకు ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులతో పాటు ఇతర రాజీ పడదగిన కేసులు ఈ నేషనల్ లోక్ అదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫిర్యాదుదారులు, నేరస్తులు అందరూ తమ ఆధార్ కార్డు తీసుకుని ములుగు కోర్ట్ కు రావాలని సూచించారు.

## చదువుతోనే సమాజంలో విలువ విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

**ములుగు రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్**

ములుగు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :



చదువుతోనే సమాజంలో విలువ ఉంటుందని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ ఎస్సీ హాస్టల్లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన లైబ్రరీ నిర్వహణ కోసం జనని ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజా బుధవారం వివిధ రకాల పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే పుస్తకాలను అందించేందుకు జనని ఫౌండేషన్ అధినేత రాజా ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత చదువుకొని లక్ష్ యంతో ముందుకు సాగాలని సూచించారు. ఉన్నత చదువులు చదువుకొని కన్న తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి

**కలెక్టర్ కు వినతి పత్రంఅందజేసిన ఐలమ్మ మెమోరియల్ ఫౌండేషన్ నాయకులు**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 4:



వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ,వర్ధంతిలను అది కారికంగా నిర్వహించాలంటూ, సెప్టెంబర్ 10 న వర్ధంతి, 26 న జయంతి ఉత్సవాలు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు ములుగు జిల్లా ఏటూరునాగరం మండల కేంద్రం లోని వై జంక్షన్ నందుగలవీరనారి ఇల్లమ్మ విగ్రహం వద్ద నిర్వాంచాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,కు వీరానారిఇల్లమ్మ మెమోరియల్ ఫౌండషన్ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ దళపతి, ముక్కెర లాలయ్య (లడ్డు ), పర్వతాల దయాకర్, ముక్కెర లాలయ్య తదితరులు పాల్గొన్నారు

## పింగళి డిగ్రీ , పీజీ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 4 :

స్థానిక పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో,ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్ర మౌళి అధ్యక్షతన ముందస్తు గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని గురు పూజోత్సవంగా జరుపు కుంటున్నా మని,ప్రపంచంలోని అన్ని వృత్తుల్లో కెల్లా అత్యుత్తమమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ డా. డి.సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం.అరుణ టీచర్స్ డే ప్రాధాన్యతపై ప్రసంగించారు.తదనంతరం కళాశాలలోని



అధ్యాపకులను పుష్పగుచ్ఛం, శాలువలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలోఅధ్యాపకులు పి డి సుజాత, మధు, డా.సారంగపాణి,డా.యుగంధర్,డా.సామ్యూల్ ప్రవీణ్ కుమార్,డా.కె. శ్రీనివాస్,డా.పి.పద్మ,కవిత, డా.రేణుక , డా.మాధవి,డా.లకన్ సింగ్ ,డా.ప్రశాంతి,జ్యోతి,ఉదయశ్రీ ,రాంరెడ్డి,రమేష్ వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జనోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గణపతులను నిమజ్జనం చేసే హనుమకొండలోని సిద్దేశ్వర గుండం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

సెప్టెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:గణపతి నిమజ్జనోత్సవానికి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం హనుమకొండలోని సిద్దేశ్వర గుండం చెరువు నిమజ్జన ప్రాంతాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. నిమజ్జన ప్రదేశాలలో చేస్తున్న ఏర్పాట్లను గురించి జిడబ్ల్యుఎంసి కమిషనర్, అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ శుక్రవారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవాలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసి నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా పరిధిలో మొత్తం 11 ప్రదేశాలలో నిమజ్జనోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఇందులో హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం, చల్ల చెరువు, హసన్ పర్తి పెద్ద చెరువు, భీమారం చెరువు, గుండ్ల సింగారం చెరువు, పరకాల పరిధిలోని పలు చెరువులలో గణపతి



నిమజ్జనోత్సవం జరగనున్నందున ఉత్సవాల పర్యవేక్షణకు నోడల్ అధికారులను, వివిధ శాఖల సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. గణపతి నిమజ్జనోత్సవ ప్రదేశాలలో క్రేన్స్, నీటి తెప్పలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. నగర పరిధిలో జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, మున్సిపల్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ మనుగడ కోసం ఈ నెల 12న ఆర్టీసీ పరిరక్షణ దినం పాటించండి

ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు పిలుపు

సెప్టెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వరంగల్ రీజియన్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ విస్తృతస్థాయి సమావేశం గురువారం సుందరయ్య భవనం రాంనగర్ హనుమకొండలో జరిగింది. ఈ సమావేశానికి రీజియన్ అధ్యక్షులు టి.ఎల్లయ్య అధ్యక్షత వహించగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. సమావేశాన్ని ఉద్దేశించి వీరాంజనేయులు మాట్లాడుతూ డీజిల్ భారం తగ్గించాలని, శబ్ద,వాతావరణ కాలుష్యం తగ్గించాలని పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టిందని వాటిని నిర్వహించేలా అవసరమైన మార్పులు చేయాలని మరియు ఆర్టీసీ కొన్న విలువైన భూములు ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పే విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలోని దాదాపు 59 ఆర్టీసీలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదని ఫలితంగా ఆర్టీసీల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని కార్మికులు పని భారం పెరిగి అనారోగ్యాల పాలు అవుతున్నారని గుర్తు చేశారు. అందుకోసం ఈనెల 12న ఆర్టీసీల మనుగడ కోసం “ఆర్టీసీల పరిరక్షణ దినం“ ( సేవ్ ఆర్టీసీ) డిమాండ్ డే



పాటించాలని ఆ రోజున కార్మికులందరూ నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.మరియు రీజియన్ కార్యదర్శి బి ఉపేంద్ర చారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కార్మికులు స్థానిక సమస్యలపై సంబంధిత డిపో మేనేజర్లకు వినతి పత్రాలు సమర్పించాలని సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీనివాస్ రీజియన్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ యాజమాన్యం ప్రభుత్వం కార్మిక హక్కులను కాల రాస్తుందని పనిభారం తగ్గించి ఆర్టీసీలో అవసరమైన పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ప్రచార కార్యదర్శి పి మహేందర్, సాంస్కృతిక కార్యదర్శి ఓ కొమ్మాలు, ఎండి పాషా, సాదిక్ ,రవి, సంపత్ శ్రీనివాస్ రమణ వివిధ డిపోల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్నదాతల కష్టాలుయూరియా కోసం బారులు తీరిన రైతులు

పరకాల సెప్టెంబర్ 4( ప్రభాత వార్త)

యూరియా కోసం రైతుల కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రకృతి ఓ పక్క... నకిలీ విత్తనాలు మరో పక్క... మద్దతు ధర లేక... వేసిన పంటకు ఎరువులు దొరక్క ఇలా ఒక్కోటి అన్నదాతను పీడిస్తున్నాయి. ఈ ఏడాది వర్షాలు కురవడం వల్ల కర్షకులు వరి నాట్లు వేశారు. పంటకు ఎరువులు వేయడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పరకాల పట్టణంలోని పిఏసిఎస్ ఎదుట యూరియా కోసం రైతులు గురువారం బారులు తీరారు. యూరియా కోసం రైతులు ఉదయం 4 గంటల నుంచి క్యూ లైన్ లో నిలబడి ఎరువుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. పొలంలో పంటను సస్యరక్షణ చేస్తూ శ్రమించాల్సిన రైతన్న యూరియా కోసం కష్టపడుతున్నారు. పొలం పనుల్లో తీరిక లేకుండా గడపాల్సిన రైతులు క్యూ లైన్ లో నిలబడి బేజారు అవుతున్నారు.అదేవిధంగా గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని, ప్రస్తుతం ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని గంటలు లైన్ లో నిలబడిన కూడా సరిపడిన యూరియా లేదని, చాలా మందికి అసలు యూరియా బస్తాలే దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఎకరాలు ఉన్న కూడా రెండు బస్తాలకు మించి ఎక్కువ యూరియా దొరకడం లేదని ఆరోపించారు. కావున ప్రభుత్వం వీటిపై స్పందించి యూరియా సమస్య తీర్చాలని రైతులు కోరారు.



## మానవత్వాన్ని చాటిన పాదాచారుడు



ప్రభాతవార్త సుబేదారి

:నాలుగు రోజుల క్రితం హనుమకొండ ఇందిరానగర్లోని ఎస్బిఐ ఏటిఎం వద్ద గుండాల శ్రీనివాసరావు అనే వ్యక్తి డబ్బులు విత్డ్రా చేసుకొని బయటకు వచ్చిన సందర్భంలో, అనుకోకుండా ..10,000/ రోడ్డుపై పడిపోయాయి.అదే సమయంలో అక్కడికి వచ్చిన దుంపేటి రాము గారు ఆ డబ్బులను గమనించి, ఎవరో ఏటిఎం నుండి డబ్బులు విత్డ్రా చేసి పోగొట్టుకున్నారని భావించి, వెంటనే సుబేదారి ఇన్స్పెక్టర్ రంజిత్కుమార్ గారికి సమాచారం అందజేశారు.దీని తరువాత క్రైమ్ కానిస్టేబుల్ మారేపల్లి. ప్రభాకర్ సీసీ కెమెరాలను పరిశీలించి, ఆ డబ్బులు గుండాల శ్రీనివాసరావుకే చెందినవని నిర్ధారించారు.తదుపరి, సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం . రంజిత్కుమార్ గారి ఆధ్వర్యంలో, దొరికిన ....10,000/..ను దుంపేటి రాము చేతుల మీదుగా గుండాల శ్రీనివాసరావు గారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంలో, దొరికిన డబ్బులను నిజాయితీతో అందజేసిన దుంపేటి రాము గారిని అలాగే పరిశీలన చేసి గుర్తించిన క్రైమ్ కానిస్టేబుల్ ప్రభాకర్ గారిని సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజితకుమార్ గారు అభినందించారు.

కవిత వ్యాఖ్యలు సరికాదు హరీశ్పై ఆరోపణలను తెలంగాణ సమాజం నమ్మదు

## కవిత పునరాలోచించుకోవాలి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల సెప్టెంబర్ 4( ప్రభాత వార్త)



మాజీ మంత్రి హరీశ్రావు పై జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని పలువురు బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మా ర్గదర్శకత్వంలో పనిచేస్తున్న హరీశ్రావుపై కవిత చేసిన ఆరోపణలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తప్పుబట్టారు. నాడు ఉద్యమంలో, పాలనలో, నేడు ప్రతిపక్షంలోనూ హరీశ్రావు అనునిత్యం కేసీఆర్కు వెన్నంటి ఉంటున్నారని తెలిపారు. ఆయనపై చేసిన ఆరోపణలను తెలంగాణ సమాజం ఏనాటికీ నమ్మబోదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టత కోసం హరీశ్రావు ఎంతో కృషిచేశారని, అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల కోసం ముందుండి పోరాటం చేసిన హరీశ్రావుపై కవిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్టు చెప్పారు. పేగుబంధం కన్నా తనను నమ్ముకున్న కోట్లాది ప్రజలే ముఖ్యమంటూ కేసీఆర్ మరోసారి నిరూపించారన్నారు. పార్టీ విధివిధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఎంతటి వారైనా బహిష్కరణకు గురికాక తప్పదని నిరూపితమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, పార్టీ అధినేత కేసీఆర్కు రక్త సంబంధీకులైనా, పార్టీ నాయకులైనా ఒక్కటేనన్నారు.

## అన్ని దానాలకన్నా అన్నదానం

మిస్సీఐ క్రాంతికుమార్



పరకాల సెప్టెంబర్ 4 (ప్రభాత వార్త)

అన్ని దానాలకన్న అన్నదానం గొప్పదని పరకాల సి ఐ క్రాంతికుమార్ అన్నారు.వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శివాజీ యువసేన గౌరవ అధ్యక్షుడు అర్ పి జయంత్ లాల్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని సి ఐ నాగబాబు,ఎస్ ఐ విఠల్ లు ప్రారంభించారు. తలుతా విగ్నేశ్వరానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.ఆ గణనాథుని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. నిమజ్జన సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగల విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు.

# కలానికి కళంకం

**యూనియన్ల నాయకుల తీరుతో గంధరగోళం**

**ఆధిపత్యం కోసం రాణా**

**మెట్లెక్కుతున్న నాయకులు**

**దిగజారుతున్న గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నేతల వ్యవహారం**

**అక్రమ కేసులతో అబాసు పాలౌతున్న జర్నలిస్టులు**



**వరంగల్ క్రైం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నేతల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరుతో జర్నలిస్టుల సమస్యలు జఠిలం అవుతున్నాయి. నాలుగవ స్థంభంగా చెప్పుకుంటున్న జర్నలిజం నేతల తీరుతో బీటలు వారుతుంది. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన జర్నలిస్టులు వ్యక్తిగత కక్ష ‌ ‌ ‌ ‌ ‌ యలతో అబాసు పాలౌతున్నారు. సమస్యలకు పరిష్కారం చూపించే జర్నలిస్టులు సొంత సమస్యల్లో కూరుకు పోతున్నారు. కూర్చుని మాట్లాడుకునే సమస్యలను రోడ్డుకు ఈడుస్తూ ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నాయకుల మధ్య జరుగుతున్న ఘర్షణ గోరుతో పోయే గొడవ గొడ్డలి వరకు వచ్చిందని పాత్రికేయలోకం అభిప్రాయపడుతోంది.

**ఆధిపథ్యం కోసమేనా..**

వరంగల్ ప్రెస్ క్లబ్ తాజా మాజీ కమిటీ సభ్యులు నాయకులు ప్రజా సమస్యల విషయం దేవుడెరుగు కలం కార్మికుల సమస్యలు తీర్చడంలో విఫలం అవుతున్నారు. సమస్యలకు పరిష్కార మార్గం చూపించాల్సిన జర్నలిస్టుల సంఘాలు ఎవరికి వారే ఆధిపత్యం కోసం ఆరాట పడుతున్నారు. పంతాల కోసం పోటీపడుతూ జర్నలిస్టుల సమస్యలు రోజురోజుకూ జఠిలంగా మారుస్తున్నారు. నాలుగో స్థంభంగా నిలుస్తున్న జర్నలిస్టులు ఒకరిపై ఒకరు కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతూ విలువలు కోల్పోతున్నారు. నిత్యం జరుగుతున్న పరస్పర గొడవలతో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు.

**అబాసూపాలు..**

సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచే పాత్రికేయులు ఇతర వ్యక్తులతో చెప్పించుకునే స్థాయికి దిగజారుతున్నారని వాపోతున్నారు. గత కొన్ని రోజులుగా వరంగల్ ప్రెస్ క్లబ్ నేతల మధ్య చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆందోళనకరంగా పరిణమిస్తున్నాయి. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపించే జర్నలిస్టులు సమస్యల వలలో కూరుకు పోతున్నారని సామాజిక వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే మెజార్టీ జర్నలిస్టులకు నివాస స్థలాలు రాక, ఇందిరమ్మ ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో మగ్గుతూ బతుకులు వెళ్లదీస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొందరు యూనియన్ నేతలు, ప్రెస్ క్లబ్ సభ్యులు బాధ్యతారహితంగా వ్యవహరించడం ఏంటని సామాన్య జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. జర్నలిస్టులపై ఎవరు కేసు పెట్టినా, పరస్పర కేసులు సైతం పాత్రికేయుల లోకానికి మంచిది కాదని హెచ్చరిస్తున్నారు.

## వరంగల్ వార్త

## తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా ఆచార్య ఎన్.ప్రసాద్

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేయూ ఫార్మసీ విభాగ ఆచార్యులు ఆచార్య ఎన్.ప్రసాద్‌ను ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక చేసింది. దీనికి సంబందించిన ఉత్తర్వులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అందుకున్నారు. ఆచార్య ప్రసాద్ 2007 సంవత్సరంలో విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులుగా, 2019లో సహ ఆచార్యులుగా, 2021లో ఆచార్యులుగా పదోన్నతి పొందారు. ఆచార్య ప్రసాద్ వసతి గృహ జాయింట్ డైరెక్టర్‌గా, వసతిగృహాల డైరెక్టర్‌గా, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా, అర్గోయ కేంద్ర మెంబెర్ ఇంచార్జ్‌గా, ఐ.పి.ఆర్ సెల్ నోడల్ ఆఫీసర్ గా పని చేసారు, వీరి పర్యవేక్షణలో 7గురు తమ పీహెచ్‌డీ పట్టా పొందారు, 76మంది ఎం.ఫార్మసీ దిస్సెర్తెషణ్ లు గైడ్ చేసారు, 86 పబ్లికేషన్స్ వీటిలో 60 అంతర్జాతీయ జోర్నల్స్ లో పబ్లిష్ అయినవి, అందులో హై ఇంపాక్ట్ ఫాక్టర్ లు 7.4గా ఉన్నాయి, పేటెంట్‌లు 12వీటిలో కాన్సర్ బయాలజీపై చేశారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కాన్సర్ థెరపీ పై పోస్ట్ డాక్టర్ ఫెలో గా స్టాన్ ఫోర్డ్ రీసెర్చ్ ఇంటర్నేషనల్ లో పని చేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య ఎన్.ప్రసాద్‌ను అభినందనలు తెలిపారు. డాక్టర్ ప్రసాద్ తన తల్లితండ్రులు, గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం డాక్టర్ ప్రసాద్ ను అబినందించారు.

## మహిళా సాధికారత శిక్షణ కార్యక్రమం ముగింపు

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 4 ప్రభాతవార్త :**



యువతులు, మహిళల సాధికారత కోరకై స్థాపించబడిన ప్రముఖ సంస్థ లాంచ్ గర్ల్స్, "గర్ల్ బాస్ ప్రోగ్రామ్" పేరుతో మూడు రోజుల ఫ్యాకల్టీ ఓరియంటేషన్ కార్యక్రమం యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్‌లో ముగిసిందని ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి తెలిపారు. ఔత్సాహిక యువతను ఆర్థిక సాధికరత దిశగా నూతన వ్యవస్థను ఏర్పరచడానికి రూపొందించిన కార్యక్రమమే ఈ "గర్ల్ బాస్ ప్రొగ్రాం". ఈ కర్యక్రమాన్ని కళాశాల మొదటి సంవత్సర విద్యార్థునులకు ఈ ఆకడమిక్ సంవత్సరము నుండి ప్రారంభంచనున్నారు. ఇందులో భాగంగా కళాశాల మహిళా సాధికారికత సెల్ యొక్క సౌజన్యముతో కళాశాల మహిళా ఆధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం పాల్గొన్న మహిళా ఆధ్యపకులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లాంచ్ గర్ల్స్ సంస్థ ప్రతినిధులు నేహా సాహు సుస్మిత, కళాశాల మహిళా సాధికారికత సెల్ కోఆర్డినేటర్ డా. టి. శ్రీలక్ష్మి మహిళా ఆధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**పర్వతగిరి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపిరాష్ట్ర నాయకులు మండల ప్రబారి మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మండల ఎలక్షన్ కన్వీనర్ పట్టాపురం ఏకాంతంగా గౌడ్‌లు అన్నారు. గురువారం వడ్లకొండ ఎంపీటీసీ పరిధిలో గల బిజెపి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షులు చీమల బిక్షపతి వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎంపీటీసీ పరిధిలో గల అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయి గెలిపించుకునే విధంగా ఉండాలని అన్నారు. మండలంలో మనం ఎంపీటీసీలు గెలుపొంది ఎంపీపీనీ కైవసం చేసుకోవాలని అన్నారు. దేశంలో 12 సంవత్సరాల నుండి మన ప్రధానమంత్రి మోదీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకుపోవాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి జాటోతు రవి మండల ఉపాధ్యక్షులు పాయలి యాకన్నా అధ్యక్షులు నంగునూరు శ్రీనివాసు, నారాయణపురం బూతు అధ్యక్షులు వీరన్న, డోలకల్ బూతు అధ్యక్షులు జనగాం భాస్కర్ పాల్గొన్నారు.

## సమాజ మార్గ నిర్దేశకుడు ఉపాధ్యాయుడు

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 4 ప్రభాతవార్త :**



"సమాజ మార్గ నిర్దేశకుడు ఉపాధ్యాయుడు" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ విద్యా కళాశాల ప్రిన్సిపాల్, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అద్యక్షతన, సాయంత్రం కళాశాల ప్రాంగణం లో నిర్వహించిన ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం సంబరాలలో పాల్గొని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలువేసి, ఉపాధ్యాయులను శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేటి యువ ఉపాధ్యాయులకు ఆదర్శం అన్నారు, అయన స్ఫూర్తి ని కొనసాగించాలి, ఒక సమాజ అభివృద్ధి కేవలం ఉపాధ్యాయులపైన ఆధారపడి ఉందన్నారు. ఈ సందర్భంగా డీన్ ఆచార్య ఎన్.రామనాధ కిషన్, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**– తెలుగు విభాగంలో ఉపాధ్యాయ దినోత్సవం..:** కాకతీయం విశ్వవిద్యాలయం తెలుగు భాగంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ దినోత్సవంను విభాగాధిపతి డాక్టర్ మామిడి లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ మామిడి లింగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది,ప్రపంచంలో ఉన్నత స్థానం ఆక్రమించిన గురువు ఉపాధ్యాయుడు అని తెలిపారు. పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు తన విజ్ఞానాన్ని పంచుతూ సమాజ వెలుగుకు దోహదపడతాడు అని తెలిపారు. డాక్టర్ సదాశివ్ మాట్లాడారు. తెలుగు విభాగ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అధ్యాపకులను సన్మానించారు.

## ఘనంగా గురుపూజోత్సవం

**పర్వతగిరి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురుపూజోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పర్వతగిరి పాఠశాలలో విద్యార్థులు వారి గురువులను పూలమాలలతో, శాలువాలతో, బహుమతులతో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ మాట్లాడుతూ మన పాఠశాలలో బోధించే ఉత్తమ ఉపాధ్యాయుల కృషికి తగిన విధంగా విద్యార్థులు మంచి క్రమశిక్షణను కలిగి ఉండి ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఉపాధ్యా యులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఎన్ని బోధనా పద్ధతులు మారిన ప్రత్యక్ష ఉపాధ్యాయుడి బోధన మాత్రమే ఉత్తమ ఫలితాలు సాధిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫార్మసీ కళాశాల ద్వారా కేయూ ప్రతిష్ట విశ్వవ్యాప్తం

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 4 ప్రభాతవార్త :**

ఫార్మసీ కళాశాల ద్వార కేయూ ప్రతిష్ట విశ్వవ్యాప్తం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబ్లి సమావేశంలో భాగంగా, ప్రిన్సిపాల్ ఆచార్య జే.కృష్ణవేణి అద్యక్షతన, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అలుమ్ని, ఫాకల్టీ, స్టూడెంట్స్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. స్ఫూర్తి దాయకమైన అధ్యాపకులు, విద్యార్థులను అందించింది ఫార్మసీ అన్నారు. కళాశాల గ్లోరిని కాపాడాలన్నారు. గోల్డెన్ జూబిలీ నిరంతరంగా కొనసాగాలన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, అమెరకా లో నిర్వహిస్తునట్టు, గోల్డెన్ జూబ్లీ ముగింపు యూనివర్సిటీలో నిర్వహించాలి అన్నారు. విశ్రాంత ఆచార్యులు కళాశాల ప్రథమ ప్రిన్సిపాల్ ఆచార్య పరమేశ్వర్, ఆచార్య రామ్‌బహు, ఆచార్య ఎ.వి.ఎన్.అప్పారావు మాట్లాడుతూ ఫార్మసీ కళాశాల కు ఋణం ఉంటాం అన్నారు. ఆచార్య మల్లారెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులను చూసి గర్విస్తాం అన్నారు. కేయూ ఫార్మసి అలుమ్ని వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి సంక్షేమం కోసం అలుమ్ని పని చేస్తుందన్నారు. హైదరాబాద్ యూరో మెడికేర్ ఇంటర్నేషనల్ ప్రైవేటు లిమిటెడ్ అధినేత జే రాజమోళి మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వార కళాశాలను సదించం, నిలబెట్టుకున్నం అన్నారు. ఆచార్య గాదె సమ్మయ్య భావోద్వేగానికి గురై తన అబివృద్ధి, తన టీచర్‌ల సేవలను కొనియాడారు. ఆచార్య బి.వెంకట్రాంరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడారు. పలువురు విశ్రాంత ఆచార్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*
పర్యావరణ పరిరక్షణఖు పాటుపడి భవిష్యత్ తరాలకు కావాల్సిన ఆక్సిజన్‌ను అందించే బాధ్యతను మనమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో



వనమహోత్సవం కార్యక్రమం బతుకమ్మ కుంటలో చేపట్టగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదని రక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ప్రతీఒక్కరూ ఒక మొక్క నాటాలని, అది కుటుంబంలో అలవాటుగా మార్చుకోవాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించే బాధ్యతను మనమే తీసుకోవాలన్నారు. ప్రతీఒక్కరూ పర్యావరణహితం కోరుతూ, పచ్చదనం పెంచుతూ, పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ అధికారి అనిత, ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్ వెంటనే పూర్తి చేయించాలి

### - ఎమ్మెల్యేను కలిసిన మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*
బచ్చన్నపేట మండలం ఆలింపుర్ గ్రామంలోని సర్వీస్ రోడ్డును త్వరగా



పూర్తి చేయాలని, అలాగే ప్రమాదకరంగా ఉన్న మూలమలుపును త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఎన్‌హెచ్ డిఈతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని తెలియ చేశారని మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు ఆ రోడ్డులో మూలమలుపు వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగాయని, తరచూ పైప్ లైన్లు డ్యామేజ్ అయి ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యేకు మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి విన్నవించారు.

## ఎమ్మెల్యే పల్లాను మర్యాదపూర్వకంగా కలిసిన డా.జైన రమేష్

*జనగామ టౌన్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*
జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారత రాష్ట్ర సమితి జనగామ పట్టణ కార్యదర్శి డాక్టర్ జైన రమేష్ పట్టణంలోని 27వార్డుసభ్యులతో కలిసి గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా డాక్టర్ జైన రమేష్ మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రమాదవశాత్తు గాయపడి కోలుకొని ప్రజాక్షేత్రంలో సేవలు అందించడానికి విచ్చేసిన సందర్భంగా వారిని వార్డుసభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చింతల లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, వేమల్ల రాజు, గాదె వెంకటేశ్వర్లు, బత్తోజు వీరాచారి, పెద్ది సత్యనారాయణచారి, ప్రవీణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## సిద్దేశ్వరస్వామి హుండీ ఆదాయం ఐదులక్షలు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*
బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరు శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానం



వారు గురువారం హుండీలు లెక్కించగా 5లక్షల 345రూపాయల వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటలక్ష్మీ, కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ, దేవస్థాన కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ముఖ్య అర్చకులు ఓం నమశివాయ, అర్చకులు, సిబ్బంది శ్రీ వెంకటేశ్వర సేవా సమితి మహబూబ్‌నగర్ వారు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### - ఎంపీడీవో మమతాభాయ్

*బచ్చన్నపేట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*
హరితహారంలో భాగంగా ప్రతీవార్డులో మొక్కలు నాటాలని, అదేవిధంగా ఎవెన్యూ ప్లాంటేషన్ వందశాతం పూర్తి చేయాలని బచ్చన్నపేట ఎంపీడీవో మమతాబాయ్ సూచించారు. గురువారం ఆమె ఆలింపూర్ గ్రామాన్ని



సందర్శించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలను పరిశీలించారు. అదేవిధంగా స్మశాన వాటిక, నర్సరీ, తెలంగాణ క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో హరితహారంలో భాగంగా ప్రతీఇంటికి ఉపయోగపడే మొక్కలు పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా ఎవెన్యూ ప్లాంటేషన్ వందశాతం పూర్తి చేయాలన్నారు. నాటిన ప్రతీమొక్కను సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డంపింగ్‌యార్డ్ లో సెక్రిగేషన్ జరిగే విధంగా చూడాలన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణంలో పెరిగిన మొక్కలపట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. సీతాఫలాల చెట్లు అద్భుతంగా పెంచారని అన్నారు. ప్రతీఇల్లు హరితవనంగా మార్చాలని సూచించారు. ప్రతీవార్డును పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీటి సౌకర్యం మెరుగ్గా కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికి అందించడంలో ప్రత్యేక కృషి చేయాలన్నారు. అలింపూర్ గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల్నేరేవతి గౌడ్, కారోబార్ తేలుకంటి మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ పాకాల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌వీహెచ్ ఫ్రెండ్స్‌భక్త కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ

*తరిగొప్పుల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*
గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలకేంద్రంలోని అబ్దుల్‌నాగారం రోడ్డులోగల ఎస్‌విహెచ్ ఫ్రెండ్స్ భక్త కమిటీ ఆధ్వర్యంలో మొదటి సారిగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. చిన్న వినాయకుడిని ఏర్పాటు చేసినా మహా అన్నప్రసాదం అందించారని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు భక్తితో స్వీకరించారు. కార్యక్రమంలో నడిగోటు వెంకటేష్, మాటూరి రమేష్, నడిగోటు మల్లికార్జున్, వెంకటస్వామి, పూలశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*బచ్చన్నపేట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*
బచ్చన్నపేట మండలానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం



లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, అలింపూర్ మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, ఎంపిటిసిలఫోరం మాజీ అధ్యక్షులు దూడల కనకయ్యగౌడ్, సీనియర్ నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, మండలయూత్ అధ్యక్షులు వద్దేపల్లి ఉపేందర్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, కంసాని మహేందర్‌రెడ్డి, కోయడి శ్రీనివాస్‌గౌడ్, ఎండి షబ్బీర్, దుసరి సిద్ధార్థ గౌడ్, రాజుపేట గోపాల్ పాల్గొన్నారు.

## బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

*నర్మెట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*
బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తున్నదని డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి అన్నారు. వెల్దండ గ్రామానికి చెందిన నిమ్మ లక్ష్మారెడ్డి అనారోగ్యంతో ఇటీవల



ఆసుపత్రిలో చికిత్స పొందగా రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును పార్టీ కార్యాలయంలో మండలశాఖ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణతో కలిసి గురువారం లబ్ధిదారునికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు చెవుల పరశురాములు, బైరగోని సురేందర్, బైరగోని అంజయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, ఆంగోతు రవి, బుర్రరాజు గౌడ్, పండ్ల బాలనర్సు, బుర్ర నరేష్, శ్రీనివాస్, రాజేష్, దామోదర్, మధు, యాకూబ్, కిషన్, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ కాలనీలో గణేష్‌మండపం వద్ద గోమాత పూజ

*జనగామ కల్చరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :*
జనగామ పట్టణంలోని వాసవీ కాలనీలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద గురువారం గోమాత పూజా కార్యక్రమంను మండప కమిటీ సభ్యులు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గట్టు వెంకటేశ్వర్లు, వంగాల రాజేందర్, కె.చంద్రమోహన్, టి.రాంబాబు, బైరగోని శ్రీనివాస్, గోలి శ్రీనివాస్, టీచర్ ఆంజనేయులు, గడ్డం సంతోష్, టి.ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం యూరియా కొరతను పరిష్కరించాలి

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో నేడు ఎక్కడ చూసినా యూరియా కొరత స్పష్టంగా కనిపిస్తుందని ప్రభుత్వం ముందు చూపు లేక నిరక్ష్యంగా వ్యవహరించడం వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం దీపిపై స్పష్టమైన పరిష్కారాన్ని చూపాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రికి తుమ్మల నాగేశ్వర్‌రావుకు బహిరంగ లేఖను విడుల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా క్యూ లైన్లు, రోడ్లపైన రైతన్నలు దర్శనమిస్తున్నారు. వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గం లో ఈ సమస్య ఇంకా తీవ్రంగా ఉంది. కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల అన్నదాత రోడ్డు పాలు కావలసి వచ్చింది. అన్నం పెట్టే అన్నదాత నేడు అరిగోస పడుతున్నారు. దీనికి ముమ్మాటికీ కారణం ముందు చూపులేని కాంగ్రెస్ ప్రభుత్వమే. యూరియా కేంద్రాల వద్ద హృదయ విధారక దృశ్యాలను నేడు తెలంగాణ సమాజం చూస్తుంది. అర్ధరాత్రి పిఎసిఎస్ సెంటర్ల వద్ద దోమల లో ఒక యూరియా బస్తా కోసం నెల రోజులుగా రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి నేడు నెలకొంది. పసిపాప నుంచి పండు ముసలివాళ్ళ వరకు నేడు క్యూ లైన్ లో నిల్చోవలసిన పరిస్థితి దాపురించింది. ఆనాటి రోజులు తెస్తాను, ఇందిరమ్మ రాజ్యం తెస్తాను అంటూ నిజంగానే ఆనాటి రోజులను తీసుకువచ్చింది మీ కాంగ్రెస్ ప్రభుత్వం. ఇందిరమ్మ రాజ్యమంటే రైతులను అరిగోస పెట్టడమే అని నేడు మరో మారు ఋజువయింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో గత పది ఏళ్లలో రైతులకు యూరియా కొరత లేకుండా చేశారు. దర్జాగా రైతులు వ్యవసాయం చేశారు. మీ ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే రైతుబంధు ఎగవేత, రుణమాఫీ ఎగవేత, బోనస్ మాటలు బోగస్ గా మారాయి. నేడు యూరియా ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చాలా చోట్ల రైతులు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. దీనికి ప్రధాన కారణం మీ ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరించడం ముందు చూపుతో ఆలోచించకపోవడం రైతులు ఇంత ఇబ్బందులు పడుతున్న కనీసం సమీక్షలు నిర్వహించిన పాపాన పోలేదు. నియోజకవర్గాల్లో యూరియా



కొరతపై ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు. 50 పైచిలుకు సార్లు ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన మీరు కనీసం రైతులకు నాలుగు యూరియా బస్తాలు ఇవ్వలేకపోతున్నారు. నేడు రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చూస్తుంటే తీవ్రమైన బాధ కలుగుతుంది. యూరియా లేక పంటలు ఎర్రబడుతున్నాయి. పంటను కాపాడుకోవడం కోసం రైతులు రోజుల తరబడి యూరియా సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నా ఒక్క బస్తా కూడా దొరకక కన్నీరు పెట్టుకుంటున్నారు. వరంగల్ జిల్లాలో ఈ కొరత మరింత ఎక్కువ ఉంది. జిల్లాలో 50 వేల మంది రైతులు రోజు యూరియా కోసం రోడ్డెకుతున్నారు.. నర్సంపేట నియోజక వర్గం లో రోజు 15 వేల మంది రైతులు యూరియా కోసం రోడ్లపైకి వస్తున్నారు. ఇంత జరుగుతున్న జిల్లా మంత్రుల నుండి కనీస స్పందన లెదు. జిల్లా, నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించలేదు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయం యూరియా కొరతపై సమీక్షలు నిర్వహించి జిల్లాకు, నర్సంపేట నియోజకవర్గానికి డిమాండ్ మేర యూరియా అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# నర్సంపేట వార్త

## సీజల్ వ్యాదులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



సీజనల్ వ్యాదులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సాంబశివరావు అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బానోజిపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ చంద్ర ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ హాస్టల్‌లో నిర్వహిస్తున్న కిషోర్ రక్ష కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. చేసి పిల్లల ఆరోగ్య పరిస్థితిలపై వాకాబు చేశారు. పిల్లలు వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఈ ప్రోగ్రాం లో పీహెచ్‌సి సూపర్వైజర్ రామలింగయ్య ల్యాబ్టెక్నీషియన్ నవీన్, ఆరోగ్య కార్యకర్తలు రాజమణి, పద్మ, బి లక్ష్మణ్, ఆశా కార్యకర్తలు కాలేజీ ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

రేషన్ డీలర్ల సమస్యలను, వారి డిమాండ్‌లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,నర్సంపేట కన్వీనర్ పంజాల వెంకట్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీ ‌ ‌మ్నారాయణలు అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల కార్యాలయంలో మిట్టపల్లి అంజయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మరియు నర్సంపేట కన్వీనర్ పంజాల వెంకట్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీ ‌ ‌మ్నారాయణ ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకొస్తే తెలంగాణ రాష్ట్రంలోని డీలర్లకు అందరికీ నెలకు 5000 గౌరవేతనము ఒక క్వింటాల్ కి 300 రూపాయల కమిషన్ ఇస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెల కావస్తున్న తెలంగాణ రాష్ట్రంలోని డీలర్లకి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేదని మరియు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు పంపిణీ చేసిన కేంద్ర ప్రభుత్వ బియ్యం కమేషన్ బాకాయలలో పాటు పదేళ్లుగా పేరుకుపోయిన పాత బకాయిలను కూడా చెల్లించాలని రేషన్ డీలర్లకు వారి యొక్క కుటుంబాలకు హెల్త్ కార్డులు దుకాణాల అద్దె బియ్యం దిగుమతి చార్జీలు ప్రభుత్వమే భరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పట్టణాల్లో గ్రామాల్లో రేషన్ డీలర్లు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడడానికి ఎంతో కృషి చేశారని తీరా ప్రభుత్వం ఏర్పడ్డాక డీలర్లకు ఇచ్చినటువంటి హామీలను విస్మరించారని డీలర్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ దుమ్ము దూళి సోకి అనారోగ్యం పాలవుతున్నారని కావున పై విషయాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక బాధ్యులు సంగెం మహేందర్, ఏడుకొండ సదానందం, కే గవర్ సింగ్, జన్ను రవి, జెన్ శ్రీనివాస్, భూపతి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## నానో యూరియా అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని గురిజాల గ్రామంలో నానో యూరియా అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారదలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పంటలకు నానో యూరియా వాడాలని చెప్పారు. యూరియా కంటే నానో యూరియా మెరుగ్గా పనిచేస్తుంది కాబట్టి అధికారులు కూడా రైతులకు నానో యూరియా పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. నానో యూరియాను డ్రోన్ల ద్వారా పిచికారి చేయొచ్చు కావున తక్కువ సమయం తక్కువ నీరు తో,సమయం వృధా కాకుండా ఉపయోగపడుతుందని అన్నారు. జేసీ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్,అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందర్శించి అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించడంతోపాటు అదనపు తరగతి గదుల నిర్మాణానికి కావలసిన ఎస్టిమేట్స్ ని తయారు చేయవలసిందిగా సంబంధిత శాఖను ఆదేశిస్తూ, గదుల నిర్మాణంతోపాటు కావలసిన సదుపాయాల గురించి కళాశాల ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మట్టితో తయారుచేసిన గణనాధుని తొమ్మిది రోజుల పూజ అనంతరం ఈరోజు ఘనంగా నిమర్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలతో గణనాధుని యొక్క నిమజ్జనాన్ని కొనసాగించారు.

## ప్రపంచ మానవాళికి ఆదర్శనీయుడు గాంధీజీ

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



గాంధీ చూపిన అహింస సత్య మార్గాలు ప్రపంచ దేశాలకే అనుసరనీయమని, మానవతా శిఖరం గాంధీజీ అని, మానవజాతి భవిత పై కమ్ముకున్న కారు చీకట్ల మధ్య కాంతి కిరణం జాతిపిత అని గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ రెండవ తారీకు నుండి అక్టోబర్ రెండో తారీకు వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న గాంధీజీ మాసోత్సవాలలో భాగంగా నర్సంపేటలోని సిద్ధార్థ విద్యాసంస్థలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి భారతదేశ స్వాతంత్ర సంగ్రామం మొదలు నిన్న మొన్నటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ప్రజలు అహింసాయుత, సత్యమార్గాలలోనే విజయం సాధించారనేది నిత్య సత్యమని, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అనేక ప్రజా పోరాటాలు శాంతి ఉద్యమాలకు మహాత్ముడే ఆదర్శమని, యువతలో గాంధీతత్వం ,అహింసా సత్యమార్గాల వ్యాప్తికి కృషి చేయడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని డాక్టర్ అశోక్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 2 నుండి అక్టోబర్ 2 వరకు వివిధ జిల్లాలలో ప్రచారం చేసి, గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విచార్ సంస్కార్ పరీక్షలను నిర్వహించి, గాంధీ జయంతి నాడు ఆయా జిల్లాల కలెక్టర్ల చేతుల మీదుగా విజేతలు అయిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బహుమతులను అందజేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత ప్రభాకర్ రెడ్డి, సైకాలజిస్ట్ సృజనా రెడ్డి, కైరం కొండ సంతోష్ , బెజ్జంకి ప్రభాకర్, అశోక్, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరెల పంపిణి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో దాతలు చీరెలు పంపిణి చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా ఇదే కాలనికి చెందిన కంది శంకర్‌రెడ్డి వినోద దంపతుల కుమారుడు కంది విజయపాల్‌రెడ్డి స్వాతి దంపతులు వంద మంది మహిళలకు ఉచితంగా చీరెలను అందించారు. అలాగే వారందరు గణపతి మండపం వద్ద కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అలాగే గణనాథున్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. విగ్రహ దాత పులి స్వప్న రమేష్ దంపతులు, ఇల్ల సూరయ్య, గొడిశాల సురేందర్, ముదురు రమేష్, నరిగె శివరాజు, రాజు, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# యాదాద్రిలా కోటంచ ఆలయాన్ని తీర్చిదిద్దుతాం

**యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలి**

**ఆలయ పునః ప్రారంభానికి సీఎం రేవంత్ రెడ్డి ని ఆహ్వానిస్తా**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం**

రేగొండ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : కోడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని మరో యాదాద్రిలా తీర్చిదిద్దుతానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై అధికారులతో సమక్షి ంచారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడారు. ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. 150 రోజుల్లో పనులను పూర్తి చేసి అప్పగించాలని గుతేందర్లకు సూచించారు. గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూ లైన్లో, విమాన గోపురం, అర్ధ మండపం, ఆర్చి తదితర పనులపై చర్చించారు. ఆలయ అభివృద్ధి పనులు పూర్తయితే పున ప్రారంభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. దాదాపు 100 ఏళ్ల కిందట స్వామివారికి ఆలయాన్ని నిర్మించారని ఆలయాన్ని పట్టించుకునే నాధులే లేక ఇన్నాళ్ల నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.12.15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మహా మండపం పునర్నిర్మాణానికి రూ. 3.77 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అద్దాల మండపం కోసం రూ.5 లక్షలు, అల్వార్ నిలయానికి రూ. 1.10 లక్షలు, పాకశాల భవనానికి రూ. 7.5 లక్షలు, క్యూ లైన్ల నిర్మాణానికి రూ. 30 లక్షలు, అన్నదాన సత్రానికి రూ. 40 లక్షలు, ఆలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ. 15 లక్షలు, భక్తుల బస కోసం రూ 5.5 లక్షలు, రూ. 50 లక్షలతో చుట్టూ కాంపౌండ్, తాగునీటి ట్యాంకు కోసం రూ.30 లక్షలు, ఈవో, ఇతర అధికారుల కార్యాలయాలకు రూ.50 లక్షలు, అర్చకుల వసతి గృహాల కోసం రూ. 50 లక్షలతో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. బుద్దారం నుండి కోడవటంచ వరకు వేస్తున్న రెండు వరసల రహదారిని త్వరతి గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆలయం దగ్గరలో ఉన్న కోనేరు కుంట ను మినీ ట్యాంక్ బండుగ అభివృద్ధి చేస్తానని అన్నారు. రేగొండ పోలీస్ స్టేషన్ వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్చి పనులు పూర్తయ్యాయని, త్వరలో ఆర్చిని ప్రారంభించబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయనేని సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, నాయకులు మోడం ఉమేష్ గౌడ్, ఎర్రబెల్లి రవీందర్ రావు, పున్నం రవి, మైస బిక్షపతి, మేకల బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, ఆర్ అండ్ బి, పి ఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ లు, డి ఈ లు, ఏఈలు, ఆలయ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎక్సపో పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

రేగొండ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. గురువారం కోడవటంచ ఆలయ ఆవరణంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బండ రగోతం రెడ్డి ఆధ్వర్యంలో ఎక్స్‌పో పోస్టర్ ను ఎమ్మెల్యే గాండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు ఈ కార్యక్రమానికి హాజరై మరింత అవగాహన పెంచుకోవాలని తెలిపారు. రగోతం రెడ్డి మాట్లాడుతూ ఈనెల 19 20 21 తేదీలలో జరిగే ఎక్స పో కార్యక్రమానికి ఫోటోగ్రాఫర్లు అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కోశాధికారి ఎల్లండి రాకేష్, రేగొండ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు జంబుల రఘు, కోశాధికారి బండి కమలాకర్, మల్లబోయిన స్వామి, సిరంగే సతీష్, సామల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో ముందస్తుగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 10తరగతి విద్యార్థిని, విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు గౌరవ వందనంతో , భక్తిశ్రద్ధలతో పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ .. నేటి సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో కీలకమని నవ సమాజ నిర్మాణానికి, క్రియాశీల భూమికకు ఉపాధ్యాయులు గురుతర బాధ్యత కలిగి ఉన్నారని ఎంతోమంది మహనీయుల జీవిత సత్యాలు బోధించి ఉన్నత విలువలను అనుసరించి వారి ఆశయాల సాధనకు తోడ్పాటు అందించాలని గురువు లేని విద్య కువిద్య అని తెలియజేసి గురువుల ప్రాముఖ్యతను కొనియాడారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## స్టార్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

చిట్యాల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త;



మండల కేంద్రసివారు మహారాజుల కాలనీలో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవ మండపం వద్ద గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. స్టార్ యూత్ అధ్యక్షుడు శనిగరపు మహేష్, ఆధ్వర్యంలో చేపట్టిన మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విగ్నేశ్వరున్ని పూజించి , అన్నదానాన్ని స్వీకరించారు. కమిటీ సభ్యులు దానరవు మహేష్, మెలుగూరి రాకేష్, కటుకూరి సుమన్, శీలపాక విష్ణు, గుర్రపు కృష్ణ, సరికొమ్ముల సురేష్, నాగరాజు, రాజకుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

రేగొండ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఇన్స్పైర్ యూత్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్స్పైర్ యూత్ అధ్యక్షులు మాడగాని నరేష్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులను నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పైర్ యూత్ నాయకులు తడక శ్రీకాంత్, ఏంజాల శివ, మోటపోతుల నాగరాజు, మాడదాని సురేష్, విజయ్, బైరగాని రామకృష్ణ, తాళ్ల పెల్లి చింటూ, ప్రశాంత్, మల్లబోయిన శ్రీకాంత్, మార్త రవీందర్, మోటపోతుల వెంకటేష్, ఎడ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ

చిట్యాల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:



మండలం లోని తిరుమలాపురం, చల్లగా గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గురువారం పరామర్శిం చారు. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కానుగుల లింగయ్య అనారోగ్యముతో ఇటీవల మృతి చెందాడు. చల్లగరిగా గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు మెరుగు భావన ఋషి , ఒరుగంటి రవి లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పరామర్శించి ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చల్లగరిగా గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు రావుల మధుకర్, శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటికి రాగా వారిని పరామర్శించి, భరోసా కల్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్,పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, దామెర రాజు, ఎండి శంషుద్దీన్, చీరాల సదానందం తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

రేగొండ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా కాలువతో సన్మానం చేసి మెమోరంటం అందజేశారు. గోరి కొత్తపల్లి మండల విద్యాశాఖ అధికారి సత్యార్రి రాజు గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్ లో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సత్యార్రి రాజు మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో కేంద్రీకృతమై ఉందని ఆయన తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా కే మాధవి లత, ఎస్ లక్ష్మి , పి సంజీవయ్య, జి జయమూర్తి, జి రాజేందర్, కే ఉమాదేవి, సిహెచ్ రాజమోళిలు మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్నారని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిఇబి సెక్రెటరీ వంటేరు చంద్రశేఖర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల తిప్పలు

**400 బస్తాలకు వేల మంది రైతుల బారులు**

రేగొండ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



యూరియా కోసం రైతులు నానా తిప్పలు పడుతున్నారు. గురువారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ లోకి 400 బస్తాలు వచ్చాయని తెలుసుకున్న మండలంలోని రైతులు ఉదయాన్నే కార్యాలయంలో బారులు తీరారు. 400 బస్తాలకు 1000 రైతులు పిఏసిఎస్ ఎదుట క్యూ లైన్ లో నిలబడ్డారు. ముందు వరసలో ఉన్నవారికి యూరియా బస్తాలు దక్కడంతో, రైతులంతా రోడ్డెక్కి ధర్నా చేసేందుకు ప్రయత్నించారు. పోలీసులు చొరవ చేసుకొని రెండు రోజుల్లో యూరియా మళ్ళీ వస్తుందని చెప్పడంతో రైతులు వెనుతిరిగారు.

# యూరియా పంపిణీ చేయట్లేదని రైతుల ఆగ్రహం

**-మన గ్రోమోర్‌షాప్‌పై రాళ్లతో దాడి**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో గత నెల రోజుల నుండి యూరియా కోసం రైతులు పడిగాపులు గాస్తూ తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రతి రోజు తెల్లవారు జాము నుండి సాయంత్రం వరకు మహిళలు, వృద్ధులు జిల్లాకేంద్రానికి చేరుకొని సొసైటి, ప్రైవేట్ డీలర్ల షాపుల వద్ద క్యూలైన్లో నిల్చొని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా ఒక్క యూరియా



బస్తాకూడా దొరుకడం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మన గ్రోమోర్ షాపులో యూరియా బస్తాలు వచ్చినా వారు బస్తాలను పంపిణీ చేయడం లేదని ఆగ్రహించిన రైతులు ఒక్కసారిగా షాప్ ఎదుట కట్టెలకు నిప్పు పెట్టి ఆందోళన వ్యక్తం చేశారు. షాప్‌పై రాళ్లతో ముకుమ్మడిగా దాడిగి దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రైతులను శాంతింపజేశారు.




## జీఎస్టి తగ్గింపు పట్ల బిజెపి శ్రేణులు హర్షం

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్4,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పేద,మధ్యతరగతి వర్గాలు ఎక్కువగా ఉపయోగించే నిత్యవసర వస్తువులపై జీఎస్టీని తగ్గించడంతో పాటు వ్యవసాయ, మెడికల్‌కు సంబంధించిన వాటిపైనా



ఎలాంటి పన్నులు లేకుండా నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యామ్ సుందర్ శర్మ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నెహ్రూసెంటర్‌లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంచందర్‌రావుతో కలసి ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో భాగమైన వ్యవసాయ రంగంలో ఉపయోగించే వస్తువులపై పేద, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే వస్తువులపై జీఎస్టీ తగ్గించి ప్రజల కొనుగోలు శక్తిని పెంచి దేశ అధిక అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. దేశాభివృద్ధి ధ్యేయంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్, బాలునాయక్, శ్యామ్‌ప్రసాద్, రాజేందర్, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కావాలంటూ రోడ్డుపై రైతుల రాస్తారోకో

**-భారీగా స్థంభించిన ట్రాఫిక్**

బయ్యారం,సెప్టెంబర్4,ప్రభాతవార్త: బయ్యారం మండలంలో రైతులకు యూరియా సరఫరా కాకపోవడంతో గురువారం స్థానిక సొసైటి ఎదురుగా ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై రైతులు,



మహిళలు పెద్దఎత్తున రోడ్డుకు అడ్డంగా పడుకొని నిరసన వ్యక్తం చేశారు. మొక్కజోన్న బతకాలంటే యూరియా కావాలని, రైతు బ్రతకాలంటే యూరియా కావాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై తిరుపతి రైతులకు నచ్చచెప్పే ప్రయత్నాలు చేసినప్పటికీ రెండు గంటలపాటు రైతులు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్థంభించింది. వ్యవసాయ అధికారి, సొసైటి ఛైర్మన్ ఇక్కడకు వచ్చి రైతుల ఇబ్బందులు చూసి యూరియా పంపిణీ చేయాలని ఎస్సైని రైతులు వేడుకున్నారు. ఎస్సై రైతులకు యూరియా అందే విధంగా కృషిచేస్తామని రైతులు నిరసనను విరమింపజేయాలని కోరారు. బయ్యారం, ఇర్సు లాపురం వెంకట్రాంపురం రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల వారిగా యూరియా పంపిణీ

**-మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి**

మహబూబాబాద్ అగ్రికల్చర్,సెప్టెంబర్4,ప్రభాతవార్త:



మండలంలోని 20రెవెన్యూ గ్రామాల్లోని వ్యవసాయ రైతులకు తమ పట్టాపాస్ పుస్తకం ద్వారా రైతు భరోసాలోని రైతుల వివరాలను సేకరించడం జరుగుతుందని తద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి తెలిపారు. మండలంలోని బెతోలు, ఈదులపూసపల్లి, గూడూరు, జమాండ్లపల్లి, కంబాలపల్లి, లక్ష్మీపురం, మహబూబాబాద్, నడివాడ, రెడ్యాల, వేంనూరు గ్రామాల వారు పిఎసిఎస్ మహబూబాబాద్ నందు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామానికి రైతుభరోసాలో ఉన్న పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆర్ఒఎఫ్ఆర్ పట్టాదారులకు ముందస్తుగా తెలియజేసి యూరియా పంపిణీ చేయడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. రైతులు గ్రామాల సెక్రటరీ, వ్యవసాయ విస్తరణ అధికారులత ద్వారా తెలుసుకొని సంబందిత పిఎసిఎస్ సొసైటికి వచ్చి యూరియా తీసుకెళ్లాలని సూచించారు.

## ఎన్‌జీవోస్ కాలనీలో మహాఅన్నదానం

**-ప్రారంభించిన ఎమ్మెల్యే మురళినాయక్ దంపతులు**

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్4,ప్రభాతవార్త: అన్నదానం మహాదానం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. పట్టణంలోని 24వ వార్డు వడ్డెర కాలనీలో జిల్లాకాంగ్రెస్ పార్టీ



నాయకులు పద్మం ప్రవీణ్‌కుమార్, ఎన్‌జీవోస్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే దంపతులు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, ఉత్సవ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

బయ్యారం,సెప్టెంబర్4,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో గురుపూజోత్సవ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5ను పురస్కరించుకొని జెడ్పిహెచ్ఎస్ బయ్యారంలో వేడుకలు ఘనంగా జరిగాయి. గురుభక్తిని చాటే విధంగా విద్యార్థులు చక్కటి పాటలతో, ఉపన్యాసాలతో అందరిని ఆకట్టుకున్నారు. గురుశిష్యుల అనుబంధానికి గుర్తుగా విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలతో సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్రచారి మాట్లాడుతూ విద్యార్థుల సన్మానంతో మా బాధ్యత మరింద పెరిగిందన్నారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులందరు అత్యుత్తమ భావాలను అలవర్చుకోవాలని, ఆహోర్నిశలు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ధనుంజయ, రామేశ్వర్‌రావు, దస్తగిరి, రవీందర్‌నాయక్, సుధాకర్, శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, సునిత తదితరులు పాల్గొన్నారు.

## బేడ, బుడగ జంగాల సమస్యలను పరిష్కరించాలి

గార్ల,సెప్టెంబర్4,ప్రభాతవార్త:



పొట్టకూటి కోసం వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ జీవిస్తున్న బేడ,బుడగ జంగాల సమస్యలను పరిష్కరిచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి తహశీల్దారు ఎదుట ధర్నాకు దిగి అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు వృత్తిరిత్యా వివిధ ప్రాంతాలకు వలస వెళ్లకుండా జీవనభృతి కల్పించేందుకు ఎస్సీ కార్పోరేషన్ నుండి రుణాలు మంజూరు చేయాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.పి వెంకటేశ్వర్లు, ఎస్.నాగరాజు, ప్రవీణ్, సమ్మయ్య, సాయిరాం, వీరన్న, వెంకటేష్, రమేష్, లక్ష్మి, కోటమ్మ, కొండల్, రవీందర్, సిద్ధాంతి తదితరులు పాల్గొన్నారు.

## 9నుండి మిర్చి కొనుగోళ్లు ప్రారంభం

**-మార్కెట్ ఛైర్మన్ సుధాకర్‌నాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,సెప్టెంబర్4,ప్రభాతవార్త: ఈ నెల 9నుండి మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల సౌకర్యార్థం కోల్డ్ స్టోరేజ్‌లో నిలువ ఉంచిన మిర్చి శాంపిల్స్ కోసం రెండు బస్తాలను మార్కెట్‌యార్డుకు తెస్తే ఈ నామ్ ద్వారా ధర నిర్ణయించడం జరుగుతుందన్నారు. రైతులు కోల్డ్‌స్టోరేజ్ వద్ద మిర్చిని విక్రయించుకోకుండా మార్కెట్ యార్డులోనే అమ్ముకోనేందుకు ఈ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం మాత్రమే మిర్చి క్రయవిక్రయాలు జరుగుతాయని, రైతులు ఉదయం 9.30గంటల లోపే మార్కెట్‌యార్డుకు తమ సరుకును తీసుకొచ్చి లాట్ ఐడిలు తీసుకోవాలన్నారు. రైతులు గమనించి నాణ్యమైన, తేమలేని మిర్చిని తీసుకొచ్చి మంచి ధర పొందాలని సూచించారు.

## జిల్లావ్యాప్తంగా ఫుడ్‌సెఫ్టీ ఆధ్వర్యంలో తనిఖీలు

**-జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వి.ధర్మేందర్**

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్4,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్, దోర్నకల్, కురవి, గార్ల, బయ్యారం, కేసముద్రం, గూడూరు మండలాల్లో ఎంపిక చేసిన పట్టణాలు, గ్రామాల్లో ఫుడ్ సెఫ్టీ, క్వాలిటీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో లడ్డూలు, పులిహోర ప్రసాదాల నాణ్యతను పరిశీలించామన్నారు. ఉత్సవ కమిటీలు ప్రసాదాలు చేసే సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా జిల్లాలో ఏదైనా హోటల్స్, బేకరీలు, స్వీట్‌షాప్, రెస్టారెంట్స్, కిరాణషాప్ తదితర షాపుల్లో ఏదైనా కల్తీ జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని తదితర వివరాలను 9000284353 నెంబర్‌కు తెలియపరుచాలన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలన

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్4,ప్రభాతవార్త: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిమజ్జన ఏర్పాట్లను గురువారం ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, గజీతగాళ్లు, క్రెన్ల ఏర్పాట్లు చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## జడ్పిహెచ్ఎస్ లో ఉపాధ్యాయ దినోత్సవం

మహబూబాబాద్ రూరల్,సెప్టెంబర్ 4

మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురువారం ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవంను పాఠశాల హెచ్ఎం గిరిజ అధ్యక్షత వహించారు. గ్రామస్తులు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి




పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానము చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం గిరిజ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని వారు విద్యార్థుల ఉన్నతే జీవిత లక్ష్యంగా భావించి పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న ఉపాధ్యాయులను గౌరవించి వారికి సన్మానం చేయడం అభినందనీయం అన్నారు. ఎందరో విద్యార్థులను అత్యున్నతులుగా తీర్చిదిద్దిన గురువులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ సహాయం శ్రీధర్ రెడ్డి, ఉప్పలయ్య, సోహన్ బి, శ్రీనివాస రావు, తిరుపతి, శివరాణి, సతీష్ కుమార్, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, వెంకటేశ్వర్లు, యుగేందర్, సజ్జనం వెంకటేశ్వర్లు, జ్యోతి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు చిరంజీవి, అంజిరెడ్డి, వెంకటేష్, రవీందర్ రెడ్డి, గోరె జానీ, మధు, కిరణ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

నర్సింహులపేట,సెప్టెంబర్04 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీజేపీ మండల ప్రధాన



కార్యదర్శి ఎరనాగి కుమారస్వామి ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని నరేంద్ర మోడీ అత్యవసర సరుకులు,జీవిత ఆరోగ్య భీమాపై జీఎస్టీని పూర్తిగా ఎత్తివేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎర్ర నితీష్ కుమార్,మండల బూత్ అధ్యక్షులు బానోత్ రమేష్,మండల సీనియర్ నాయకులు నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి,వివిధ సామాజిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

తొర్రూరు సెప్టెంబర్ 04 ప్రభాత వా

పేద విద్యార్థులకు అండగా నిలిచి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, తొర్రూరు మాజీ సర్పంచ్ నాన్న, పెదనాన్న పౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్ లు అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అమర్ సింగ్ తండా ప్రాథమిక పాఠశాలలో నాన్న, పెదనాన్న పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు,ప్యాడ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,పాఠశాల హెచ్ఎం కీర్తిన,కాంగ్రెస్ నాయకులు కల్లూరి కుషాల్,బిజ్జాల అనిల్,జింజిరాల మనోహర్, మాజీ సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోపి నాయక్, ఉపాధ్యాయురాలు త్రివేణి,అంగన్వాడీ టీచర్ కమలాదేవి,తండా వాసులు జాటోతు నరేష్ నాయక్, జాటోత్ బిచ్చ నాయక్ ,జాటోత్ బుజ్జి, జాటోత్ సుందర్ నాయక్ ,జాటోత్ మంగ్య తదితరులు పాల్గొన్నారు.



## లంబాడీల శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి

తొర్రూరు సెప్టెంబర్ 04 ప్రభాతవా

ఈనెల 9న జరిగే లంబాడీల శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని లంబాడీలు ఉద్యమాలకు సిద్ధం కావాలని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ జేఏసి) రాష్ట్ర కన్వీనర్లు భూక్య జై సింగ్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, వివిన్ నాయక్ పోరిక లు కోరారు. సుప్రీం కోర్టులో లంబాడీలపై కొయ,గోండు నాయకులు వేసిన కేసుకు నిరసనగా ఈనెల 9న



హన్మకొండలో ఏకశిలా పార్కు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పదివేల మంది లంబాడీలు కలిసి శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడి బంజారా,సుగాలి కులాలను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ స్వయం బాబురావు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు లు కుట్ర చేస్తున్నారని, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల రాజకీయ అవకాశవాదం కోసం పిటిషన్ వేశారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎల్ జేఏసీ కో కన్వీనర్ బానోత్ వెంకన్న నాయక్,నాయకులు ధరావత్ కిషన్ నాయక్, ధరావత్ జై సింగ్ నాయక్, మాలోత్ కాలు నాయక్, ధరావత్ భీమా నాయక్, గుగులోత్ శంకర్ నాయక్, ధరావత్ నెహ్రు నాయక్, డివో శంకర్, భానోత్ రెడ్యా నాయక్, జాటోత్ స్వామి నాయక్,ధరావత్ బాలు నాయక్, భోజు నాయక్, ఎం.బాబురావు,జాటోత్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆశీస్సులతో అభివృద్ధి చేస్తాం

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

తొర్రూరు సెప్టెంబర్ 04 ప్రభాత వా

గణపతి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెలికట్ట గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయకునికి పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు.వినాయక చవితి పండగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ప్రజలందరూ గణేష్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. జ్ఞానం, శ్రేయస్సు, అదృష్టానికి స్వరూపుడుగా వినాయకుడిని కొలుస్తామని తెలిపారు. ఆయన ఆశీస్సులతో ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యక్తిగత, సామూహిక లక్ష్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. నూతన విశ్వాసం, సంకల్పంతో సరికొత్త ప్రారంభాలు నియోజకవర్గ సమగ్రాభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.ప్రతి శుభకార్యం మొదలు పెట్టేటపుడు ప్రథమ పూజలు అందుకునే వినాయకుడినే పూజిస్తామన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, నాయకులు పెదగాని సోమయ్య, గంజి విజయపాల్ రెడ్డి,మాలోత్ సునీత రాజేందర్, దేవేందర్ రాజు,బిక్షపతి, కుమార్, శంకర్, రమేష్, రవీందర్, రాము, రాజు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## వర్తకవాణిజ్య సంఘం ఆధ్వర్యంలో అన్నధానం

నెల్లికుదురు,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త





మండల కేంద్రంలోని మహబాద్ రొడ్డు భస్టాండ్ కాలనీలోని నిర్వహించిన గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా శ్రీవరసిద్ధి వినాయక మండపం వద్ద వర్తకవాణిజ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం మహా అన్నధానం కార్యక్రమంతోపాటు సాముహిక కుంకుమ పూజ కార్యక్రమంను నిర్వహించినట్లు అసంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేముల బాజ్జి,కొంరారెడ్డి,వినయ్‌లతోపాటు పలువురు వర్తకవాణిజ్య సంఘం బాద్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ వినియోగదారులకు అవగాహణ : మేనేజర్ ప్రవీణ్

నెల్లికుదురు,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త

మండలంలోని నైనాల గ్రామంలో జనసురక్ష ప్రత్యేక శిభిరంలో బాగంగా ఎస్‌బిఐ బ్యాంక్ వినియోగదారులకు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు,వివిధ ప్రభుత్వ భీమా పథకాలపై అర్‌బిఐ ఏజిఎం డిబోజిట్ బరువా ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు నెల్లికుదురు అస్‌బిఐ మేనేజర్ తోట ప్రవీణ్ తెలిపారు.ఈ సందర్భంగా మేనేజర్‌తోపాటు పలువురు బ్యాంక్ ఉన్నతాధికారులు మాట్లాడుతూ...నేడు టెక్నాలజీ విస్తరిస్తున్న నేటి ఆదునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతలు ఉండాల్సిన అవసరం తప్పని సరిగా ఉందన్నారు.బ్యాంక్ ఖాతాలు కలిగిన ప్రతి వినియోగదారులు కెవైసీని అప్‌డేట్ చేసుకోవాలని,ప్రభుత్వాలు ప్రజలకోసం అందచేస్తున్న బీమా పథకాలు పిఎం సురక్ష భీమాయోజన,పిఎం జీవనజ్యోతి యోజన,అటల్ పెన్షన్‌యోజన,సుఖన్య సమృద్ధియోజన పథకాలపై వినియోగదారులు అవగాహణ కలిగి ఉండి,బీమా పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.వినియోగదారులు సైబర్‌మోసాల బారిన పడకుండా ఉండేందుకుగాను ఏలాంటి ఆపరిచిత వ్యక్తులను మీమీ బ్యాంక్ ఖాతాలకు సంబందించిన వ్యక్తిగత సమాచారం ఇవ్వవొద్దని,మీకు ఏలాంటి పోన్‌కాల్స్ వచ్చినా తక్షణమే టోల్‌ప్రీ నెం 1930కు పోన్‌చేసి ఫిర్యాదు చేయొచ్చని అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ మహబాద్ ఎల్‌డిఎం యాదగిరి,బ్రాంచ్ పిఎఎస్ మధు,బిసి రేణుక,ఆలేరు బిసి బానోతు ఇంద్రజ,సిఎఫ్‌ఎల్ కౌన్సిలర్లు నవీన్,మహేష్, షరీఫ్,శ్రీను, సురేష్, నర్సయ్యలతోపాటు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం అదే రద్దీ...అదే గొడవ


### పిఎసిఎస్ వద్ద 666 బస్తాల పంపిణీ

### టోకెన్ల జారీ ప్రక్రియ రద్దు చేస్తూ నిర్ణయం

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*







యూరియా పంపిణీ ప్రక్రియలో గురువారం కూడా ఎప్పటి సమస్యనే పునరావృతమైంది. యూరియా కొరకు వచ్చే రైతులు సంఖ్య ఎక్కువగా ఉండి యూరియా బస్తాల సంఖ్య తక్కువగా ఉండడంతో ఈ పరిస్థితిని మేనేజ్ చేసేందకు అధికారుల తల ప్రాణం తోకకొచ్చినంత పనైంది. వచ్చిన యూరియాను యదావిధిగా పంపిణీ చేయడంలో టోకన్ల జారీ వ్యవహారం ప్రతిబంధకంగా మారడంతో పిఎసిఎస్ ప్రాంగణంలో కొన్ని గంటల పాటు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. గత కొన్ని రోజులుగా టోకన్లు జారీ చేస్తూ వస్తున్న వారికి సీరియల్ ప్రకారం యూరియా అందించేందుకు అధికారులు చేసిన ప్రయత్నానికి తొలుత కొంత అవరోధం ఏర్పడినప్పటికీ ఆ తర్వాత ఎలాగోలా యూరియా పంపిణీ పూర్తి చేసారు. మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ నాగభవాని, సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలతో పాటు మరో ముగ్గురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పొద్దంతా పిఎసిఎస్ వద్దనే ఉండి యూరియా పంపిణీని పర్యవేక్షించారు. గూడూరు పిఎసిఎస్‌కు గురువారం ఉదయం 666 బస్తాల యూరియా దిగుమతి కాగా అప్పటికే పలు గ్రామాల నుండి వందల సంఖ్యలో రైతులు పిఎసిఎస్‌కు చేరుకొని క్యూ కట్టారు. అయితే అంతకుముందే బ్యాచ్‌ల వారీగా టోకెన్లు జారీ చేసిన వారికి సీరియల్ ప్రకారం యూరియా అందించాలని అధికారులు నిర్ణయించగా ఇందుకు ముందే వచ్చి క్యూలైన్‌లో ఉన్న రైతులు సహకరించకపోవడంతో పరిస్థితి కొంత ఇబ్బందికరంగా మారింది. పంపిణికి ఎంపిక చేసిన బ్యాచ్‌ల వారు కాకుండా వేరే బ్యాచ్‌లకు చెందిన వారు లైన్‌లో ఉండడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ముందే టోకన్లు జారీ చేసిన వారిని పోలీసులు పిఎసిఎస్‌కు సమీపంలోని పాఠశాల ప్రాంగణంలో ఉంచారు. అయితే అధికారులు ఎంత కోరినప్పటికీ పిఎసిఎస్‌లో లైన్‌లో ఉన్న రైతులు ఖాళీ చేయకపోవడంతో యూరియా పంపిణీ మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా ప్రారంభం కాలేదు. చివరకు స్కూల్‌లో ఉన్న రైతుల నుండే అక్కడే బయోమెట్రిక్ తీసుకొని రశీదులిచ్చి పంపించడంతో యూరియా పంపిణీ ప్రారంభించారు. దీంతో లైన్‌లో ఉన్న రైతులు యూరియా పంపిణీ ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో మధ్యమధ్యలో అంతరాయం ఏర్పడింది. ఇదిలా ఉండగా టోకెన్ల జారీ ప్రక్రియను రద్దు చేస్తూ పిఎసిఎస్ పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు చైర్మన్ చల్ల లింగారెడ్డి గురువారం సాయంత్రం ఒక ప్రకటన జారీ చేసారు. గతంలో జారీ చేసిన టోకెన్లు రద్దు చేయడంతో పాటు కొత్తగా టోకెన్లు జారీ ప్రక్రియకు బ్రేక్ వేస్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ గ్రామాల వారీగా గ్రామపంచాయతీల వద్ద రైతుబంధు పోర్టల్ ద్వారా రైతులకు యూరియా బస్తాలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.




## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇద్దరు

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారం అందుకునే అవకాశం మండలంలోని ఇద్దరు ఉపాధ్యాయులకు దక్కింది. ఈనెల 5న ఉపాధ్యాయ



దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా 12 మంది ఉపాధ్యాయులను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేస్తూ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేసారు. అందులో గూడూరు మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. మండలంలోని పాటిమీదిగుంపు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు డాక్టర్ వాంకుడోతు గోపీనాథ్, వాగ్యాతండా ఉపాధ్యాయుడు దయ్యాల రవీందర్‌లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. కాగా వీరు ఈనెల 5న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఈ పురస్కారం అందుకోనున్నారు. వీరిని ఎమ్మీఓ రవికుమార్ అభినందించారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలానికి చెందిన 26 మంది ఉపాధ్యాయులను మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా, ఒక సిఆర్‌పిని ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసారు. మండలంలోని వివిధ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో పని చేస్తున వారిలో ఉత్తమ సేవలందించిన వారిని స్కూల్ కాంప్లెక్స్‌ల వారీగా హెచ్‌ఎం సిఫారసుతో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపిక చేసినట్లు ఎమ్మీఓ రవికుమార్ తెలిపారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికైన వారిలో సిహెచ్ జగదీశ్వర్, ఎస్ సుమలత, ఎం రాజు, బి సదాశివ, ఎన్ మల్లయ్య, వి రాముడు, ఇ నీరజ, సిహెచ్ అనిత, ఎం శ్రీనివాసరావు, పి సాంబయ్య, ఎండి యాకుబ్, బి వీర్యా, కె విజయ, జి పరుశురాములు, టి సంపత్‌రావు, పి భవాని, టి రఘువీర్, ఎండి ఇమామ్‌పాషా, ఎం వెంకన్న, వి సుభద్ర, బి బాల్యా, ఆర్ వెంకన్న, ఎస్ సంధ్యారాణి, బి బాలు, ఎ వనజ, ఎస్ సురేష్‌లు ఉండగా అయోధ్యాపురం కాంప్లెక్స్ సిఆర్‌పి ఎన్ రవికుమార్‌ను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసినట్లు ఎమ్మీఓ తెలిపారు. ఈమేరకు ఈనెల 6న మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కార్యక్రమం ఏర్పాటు చేసి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యాశాఖ సూచన మేరకు తొలిసారిగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు ఎమ్మీఓ తెలిపారు.

## పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ సందడి

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ సందడి చోటు చేసుకుంది. వాస్తవంగా ఈనెల 5న సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించుకోవాల్సి ఉండగా ఆరోజు ప్రభుత్వ సెలవుదినం కావడంతో గురువారమే ఈ ప్రక్రియ కానిచ్చారు. ఆయా పాఠశాలలు, విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. ఆరోజు ఉదయం నుండే చాలా చోట్ల విద్యార్థులు ఇంటింటికి తిరిగి పూల వేటలో పడడం కనిపించింది. సేకరించి పూలతో మాలలు తయారు చేసి తమ గురువులకు అలంకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గురుపూజోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొని సంబురాలు జరుపుకున్నారు. ఎమ్మీఓగా విధులు నిర్వహిస్తున్న మండలంలని అయోధ్యాపురం పాఠశాల హెచ్‌ఎం రవికుమార్‌ను ఆ పాఠశాల విద్యార్థులు ఘనంగా సన్మానించారు.



## జూనియర్ కళాశాలలో స్వయం పరిపాలన

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం స్వయం పరిపాలనా దినోత్సవం జరుపుకున్నారు. ఈమేరకు కళాశాల విద్యార్థులే అధ్యాపకులుగా అవతరామెత్తి తరగతులు బోధించారు. అధ్యాపేకతర సిబ్బంది పాత్రలను కూడా పోషించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులంతా కలిసి తమ ప్రిన్సిపాల్, లెక్చెరెర్లను ఘనంగా సన్మానించారు. తరగతుల బోధనలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పరుశురాములు అభినందించారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా ఈనెల 5న గణేష్ నిమజ్జన వేడుకలు నిర్వహించనున్న క్రమంలో సంబంధిత ఏర్పాట్లపై అధికారులు ధృష్టి సారించారు. ఈమేరకు మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం నిర్వహించే పాకాలవాగు ప్రాంతాన్ని గురువారం సాయంత్రం తహసిల్దార్ నాగభవాని, సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు సందర్శించి చేయాల్సిన ఏర్పాట్ల గురించి పరిశీలించారు. మండలంలోని 41 గ్రామపంచాయతీల పరిధిలోని అన్ని ఆవాసప్రాంతాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పోలీసులు సేకరించిన అధికారిక లెక్కల ప్రకారం మండల వ్యాప్తంగా 155 మండపాలు ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. గత నెల 27న వినాయకచవితి పర్వదినం సందర్భంగా గణనాథుని విగ్రహాలు ప్రతిష్టించి నిత్య పూజలు చేస్తున్న నిర్వాహకులు గురువారం నుండే నిమజ్జన వేడుకకు సన్నద్ధమయ్యారు. అయితే ఆయా గ్రామాల సమీపంలోని చెరువులు, కాలువలు, వాగుల్లో విగ్రహాల నిమజ్జనానికి సిద్ధమవుతుండగా ఎక్కువశాతం గ్రామాల నుండి గూడూరు వద్ద పాకాల వాగులోనే విగ్రహాలు నిమజ్జనం చేయనున్నారు. కాగా గూడూరు గ్రామపంచాయతి ఆధ్వర్యంలో పాకాల వాగు వద్ద లైటింగ్ ఏర్పాట్లతో ఇతర ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టినట్లు పంచాయతి కార్యదర్శి అశోక్ తెలిపారు. ఇదిలా ఉండగా గురువారం రాత్రి కొన్ని విగ్రహాలను పాకాలవాగులో నిమజ్జనం చేయగా శుక్రవారం పెద్ద సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు.



## ఘనంగా అన్న ప్రసాద వితరణ

*గూడూరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపం వద్ద గురువారం రాత్రి మహాఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు సిఐ సూర్యప్రకాష్ ఎస్ఐ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు బుడిగే సతీష్ గౌడ్, వాంకుడోత్ కొమ్మలు నాయక్, బీరం శ్రీపాల్ రెడ్డి, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.



# సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

**- ఇళ్లనిర్మాణంలో జిల్లా ద్వితీయస్థానం**

**- ఎంపీ కడియం కావ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సంక్షేమపథకాలతో జిల్లాలోని నిరుపేదల జీవితాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఎంపీ కడియం కావ్య అన్నారు. గురువారం స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాష, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పర్యటించి ఇందిరా మహిళాశక్తి పథకంకింద మున్సిపాలిటీవద్ద వనిత టీ స్టాల్‌ను ప్రారంభించారు. అనంతరం రైతువేదికలో ఏర్పాటుచేసిన కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ, కల్లుగీత కార్మికులకు కాటమయ్య కిట్స్ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్‌ను ప్రారంభించి అభినందించారు.



మహిళలు వ్యాపార రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం రైతు వేదికలో కళ్యాణ లక్ష్మీ పథకం క్రింద 24చెక్కులను, బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు భద్రత కొరకు 300కాటమయ్య కిట్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ బాల్యవివాహాలకు చెక్ పెట్టాలన్న ప్రధాన ఉద్దేశంతోనే కళ్యాణ లక్ష్మీ క్రింద ఆర్థికంగా మహిళలకు చేయూత అందిస్తున్నామన్నారు. కళ్యాణలక్ష్మీ చెక్కులలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అవినీతికి అక్రమాలకు తావివ్వకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందునే రాష్ట్రంలోనే గుర్తింపు పొందామన్నారు. రాష్ట్రంలోనే గౌడ కులస్తులు ఎక్కువగా ఉన్న ప్రాంతమని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ 24మందికి కళ్యాణలక్ష్మీ చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల ఒకటవ తేదీ నుండి కొత్త రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన లబ్ధిదారులు కొత్త రేషన్ కార్డులకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆర్డిఓ డివిఎస్ వెంకన్న డిఆర్డిఓ వసంత బీసీ సంక్షేమ అధికారి లక్ష్మీనరసింహారావు, అదనపు డిఆర్డిఓ నూరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, డిపిఎం, మహిళా సంఘ సభ్యులు సంక్షేమ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## బతుకమ్మ కుంటపనులు వేగవంతంగా చేపట్టాలి

**- అందమైన మొక్కలు నాటాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :

జిల్లాకేంద్రంలోని బతుకమ్మకుంటను అందమైన మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దడంతోపాటు పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కలిసి సంబంధిత అధికారులతో బతుకమ్మ కుంట పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంటలో అందమైన రంగులతో ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను, సందర్శకులకు ఏర్పాటు చేసిన బెంచ్‌లను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాచ్ టవర్స్, ఐలవ్ జనగామ బ్యూటిఫికేషన్ పనులను పరిశీలిస్తూ చూపరులకు ఆకర్షణీయంగా కనిపించాలన్నారు. చిల్డ్రన్ పార్క్‌ను సందర్శిస్తూ పనులను వేగవంతంగా చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లైటింగ్ పనులను పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు ఇదే రీతిలో పనులన్నీ చేపట్టి అందుబాటులోకి తేవాలన్నారు. పార్కులో ఏర్పాటు చేయనున్న మొక్కలపై సంబంధిత ఉద్యాన శాఖ అధికారితో మాట్లాడుతూ ఎర్ర మట్టి పోయించాలని అనంతరం మొక్కలు నాటింపచేయాలన్నారు. నీటి శుభ్రతను పరిశీలిస్తూ తీసుకోవలసిన చర్యలను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రావు, ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వం మేలు

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వం అద్భుతమైన పరిష్కారం అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలో మీడియేషన్ ప్రాముఖ్యతను తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ వివాదాల పరిష్కారం పద్ధతుల్లో మధ్యవర్తిత్వం ఒకటని, సెక్షన్ 89సివిల్ ప్రొసీజర్ కోడ్ యొక్క నిబంధనల ప్రకారం పార్టీలు మధ్యవర్తుల సహాయంతో రాజీమార్గంలో వారి కేసులను పరిష్కరించవచ్చన్నారు. మధ్యవర్తులు వివాదాన్ని పరిష్కరించే విషయంలో నిర్ణయం తీసుకోకుండా వారు పార్టీలకు మార్గనిర్దేశం చేయడం ద్వారా పార్టీలు స్వయంగా పరిష్కార నిబంధనలను అంగీకరించే విధంగా చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అర్వపల్లి కృష్ణతేజ్, కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

**-ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతం గా జరుపుకోవాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. గురువారం స్థానిక నిజాం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి రూట్‌మ్యాప్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీసుల సూచనల మేరకు ఉత్సవ కమిటీ బాధ్యులు నడుచుకోవాలన్నారు. నిమజ్జన, శోభాయాత్ర రూట్, ట్రాఫిక్ డైవర్షన్లకు సంబంధించిన రూట్‌మ్యాప్‌ను ఫ్లెక్సీల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జనంలో డిజేలు, బాణాసంచాలు కాల్చడం వంటివి నిషేధం అన్నారు. నిమజ్జన బందోబస్తులో భాగంగా ఒక డిఎస్పి, 4 సీఐలు, ఎస్సైలు 13, ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్స్ 10మంది, 41మంది పోలీసులు, డబ్ల్యూ పిసిలు 13, స్పెషల్‌పార్టీ 18సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరిశీలనలో ఎస్పి వెంట డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై ప్రశాంత్‌బాబు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## గణపయ్య ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు**

కాళేశ్వరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు గురువారం కాళేశ్వరంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా కాళేశ్వరంలోని కొండ్రవాడ, పెంటి వాడ, గంగపుత్ర కాలనీలలో, గణపయ్యలకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా పాడి పంటలతో, సుఖశాంతులతో సుభిక్షంగా జీవించాలని గణపయ్యను కోరుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం గ్రామస్తులు, కార్యకర్తలతో ముచ్చటిస్తూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మహదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, మండల యూత్ అధ్యక్షులు నగేష్ యాదవ్, ప్రచార కార్యదర్శి షేక్ షకీల్, షేక్ బాబా, చేకూర్తి శంకర్, నవీన్, యువ నాయకులు మాచర్ల అరుణ్, మాచర్ల కిరణ్, లేతకరి రవి, అమృతపు సారయ్య, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు తక్షణమే చేపట్టి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో వర్షాలు, వరదల కారణంగా కలిగిన నష్టాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. దెబ్బతిన్న వనరుల పునరుద్ధరణకు విభాగాలవారీగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో వేగంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వర్షాలు, వరదల ప్రభావం వల్ల నష్టపరిహార పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

భూపాలపల్లి జిల్లా : పలిమేల, గణపవరం
మహబూబాబాద్ జిల్లా : మరిపెడ, కురవి, పెద్దవంగర, దంతాలపల్లి
ములుగు : కన్నాయిగూడెం, వరంగల్ : నడిగూడ

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# కాటాపురం రామాలయం వద్ద అన్నదానం,,,!!

**మహిళలంతా కలసి మహ అన్నదానం చేసెను, ఊరంతాకదిలివచ్చి ఈకార్యక్ర మంలో పోల్గొనె, మహిళల సేవలను అభినందిం చిన గ్రామస్తులు ,,**

మేడారంప్రభాతవార్త సెప్టెంబర్ 04

వినాయక నిమజ్జనంలో భాగంగా ప్రతీగ్రామంలో అన్నదానాలను నిర్వహిస్తున్నారు. మండలంలోని కాటాపురంలోని రామాలయం వద్దవినాయక మండపంలో గురువారం రోజున ఈవాడలోని అన్నికుటుంబాల నుంచి మహిళలు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని



ఉపక్రమించారు. రాత్రి7 ,30 గంటలకు మహ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్దలు, యువకులు, పిల్లలు, మహిళలు ఇట్టిల్లిపాది, గ్రామంలోని అన్నిపాదిగా కదిలివచ్చారు. మహ అన్నదానం ఏర్పాటు




చేశారు ప్రజలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు, ఎస్సీ కాలనీ, క్రాస్ రోడ్డు గౌడ్స కాలనీ, ఐలాపురం, బెస్తగుంపు, బొడ్రాయిగుంపు, పాతబస్టాండ్, పెరకవాడ, దిడ్డొళ్లవాడ లనుంచి తరలివచ్చి అన్నదానంలో బోజనం చేశారు, రామాలయ వీదిలోని యువకులు ఈ అన్నదానంలొ సేవలను అందించారు. మహిళలు మహ అన్నదానం నిర్వహించడం ఎంతొగొప్ప విషయమన్నారు. అంతెకాకుండా యువకులు సేవలందించి ఘనకీర్తిని చాటారు. వినాయక నిమజ్జనం శుక్రవారం రోజుజరుగును కాబట్టి ఈరోజున రామాలయం వద్ద అన్నదానం నిర్వహించి అందరి ఆదారాభి మానం పొందారు.

# పాఠశాలల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

మహముత్తారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

అన్ని వృత్తులలోకెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని మహా ముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సాంబశివరావు అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులని పూలమాలలు, శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం సభాధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు సాంభశివరావు మాట్లాడుతూ..సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని సర్వేపల్లి రాధాకృష్ణ భారత రాష్ట్రపతిగా ఉపరాష్ట్రపతిగా ఉపాధ్యాయునిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు పనిచేస్తూ విద్యా ప్రమాణాలు పెంపునకు కృషి చేయాలని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్త అని వారి జీవిత చరిత్రను విద్యార్థులు చదివి సర్వేపల్లి వారసులాగా ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా పిల్లల డాన్సులు, స్పీచ్ లు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ తరగతుల వారిగా ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం దాసరి రాజేంద్ర ప్రసాద్, ఏ.అనిల్ నాయక్, సక్కరాం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, ఎస్.చంద్రకళ, పెనుకుల యాదగిరి, జి.సుధాకర్ రెడ్డి పి.వెంకటేష్, సిఆర్పి బాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ -అధ్యక్షుడు రమేష్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

సమర్ధవంతంగా పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ అన్నారు. మండలంలోని లింగాపురం, కోనాపురం గ్రామాల్లో గురువారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడు కాంగ్రెస్ పక్షానే ఉంటారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యకర్తలు, నాయకులు, ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పథకాలు చేపడుతామన్నారు.

**-రెండు గ్రామాల్లో కమిటీల ఏర్పాటు....**

కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు లింగాపురంలో మచ్చిక క ఉమారస్వామి కోనాపురంలో కల్లెపు రాజశేఖర్ గౌడ్‌లు మరోసారి గ్రామ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అలాగే కోనాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉప్పుల యుగేందర్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్







కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, ప్రధాన కార్యదర్శి రాములు, ఈర్య నాయక్, మల్లారెడ్డి, వెూవాన్ నాయక్, వెంకన్నతో పాటు యూత్ అధ్యక్షుడు హరీష్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనది

చెన్నారావుపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని ఎంపిడివో శ్రీవాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంఇవో బైరి సరళ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అలాగే మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పి. జగన్మోహన్, వెంకటరమణారావు, ఈ.సూరయ్య, ఎన్.శౌరీలు కే.రవి, టి.యాకయ్య, ఎన్.రవి, కే.శాంతకుమారి, ఏ.మాధురి, పి.శాంత మేరిలకు ప్రశంస పత్రం అవార్డుతో పాటు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంపిడివో మాట్లాడుతూ ఎంతో మంది పాలకులు, మేదావులు, వ్యాపారవేత్తలు, క్రీడా ప్రముఖులు వంటి వారంతా బాల్యంలో ఉపాధ్యాయుల వద్ద చదువులు నేర్చుకున్నారన్నారు. ఇందుకు ఉపాధ్యాయుల పనితీరు, ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. అలాంటి వృత్తిలో రాణించడం కత్తిమీద సామే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాపమ్మ, ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

**-బోజర్వులో.....**

కాగా మండలంలోని బోజర్వు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత ఉపరాష్ట్రపతి సర్వేపెల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అలాగే పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు అందించి షాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్, ఉపాధ్యాయులు విజేందర్‌రావు, పరమేశ్వర్, రాజు, రమేష్, శ్వేతశ్రీ తదితరులు పాల్గొన్నారు.





# అర్హులందరికీ రేషన్ కార్డులను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

నల్లబెల్లి సెప్టెంబర్ 04 ప్రభాతవార్త

అర్హులందరికీ రేషన్ కార్డులను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైన్ అశోక్ పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో గురువారం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము ప్రొసీడింగులను అందజేసినట్లు అశోక్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా చేయలేని సాహసోపేత నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొని పేద ప్రజలకు రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు. పేద ప్రజల కళ్ళలో వెలుగులను నింపడమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యం అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీపతి సుమన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కుంచాల రాజు మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కడప రాజు నాయకులు చిందం కుమార్ స్వామి బిసి సెల్ అధ్యక్షులు ఆడిచర్ల శ్రీనివాస్ కలిమి.రాకేష్.. కోడూరు రాజశేఖర్, వడ్లూరి రాజేష్, సిద్ధ స్వామి, మెరుగు మల్లయ్య, హుస్సేన్, మురారి లింగమూర్తి, రాజేష్, సురేష్, మహేష్, సంతోష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# నిధులను సమర్ధవంతంగా వినియోగించాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి

బ్యూరోజిల్లా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం జిల్లా మినరల్ డెవలప్మెంట్ నిధులు సమర్ధవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పలు శాఖల జిల్లా స్థాయి అధికారులతో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో డిఎంఎఫ్టి మేనేజింగ్ కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత కలిగిన రంగాలకు డిఎంఎఫ్టి నిధులు సమర్ధవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని అన్నారు. పారిశ్రామికీకరణ వల్ల ప్రభావితం అవుతున్న ప్రాంతాలలో ప్రజలకు మోలిక సదుపాయాలైన ఆరోగ్యం, విద్య, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలను ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని నిధులు వినియోగించాలని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, పారదర్శకతతో అమలు చేయాలని సూచించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి డి.ఎం.ఎఫ్.టి మేనేజింగ్ కమిటి సమావేశాలు నిర్వహించాలని అలాగే, ఇప్పటికే మంజూరైన పనుల పురోగతిని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అధికారు లను ఆదేశించారు. నిధుల వినియోగంలో ఎలాంటి నిరక్ష్యం చోటు చేసుకోరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సీపీఓ బాబూరావు, మైనింగ్, సంక్షేమ, వ్యవసాయ, విద్యా, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వినాయక నిమజ్జనంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని నేడు జరుగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 9 రోజుల పాటు ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకున్నారని అన్నారు. నిమజ్జన కార్యక్రమంలో ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. వినాయక నిమజ్జనం వేళ నిర్వాహకులు, భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.నిమజ్జనం చేసేవారు వినాయకుడిని వాహనంలో ఎక్కించేటప్పుడు, నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని లేనిచో ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు.వినాయక నిమజ్జన సమయంలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు చెరువు వద్ద జాగ్రత్తలు వహించి దూరంగా ఉండాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, విగ్రహాలు విద్యుత్ కు తాకకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ఉండాలని ఆయన తెలియజేశారు. నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే విగ్రహాలు నిమజ్జనం చేయాలన్నారు. నిమజ్జనానికి చిన్నారులను తీసుకెళ్లొద్దని, పరిమిత సంఖ్యలో మాత్రమే సంఖ్యలో అనుమతించాలని, మద్యం సేవించి వెళ్లరాదని సూచించారు. సరదా మాటున ప్రమాదాలకు గురికావొద్దని అది తీరని బాధను మిగుల్చుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రతాపగిరి కొండలను పర్యాటక కేంద్రంగా చేసేందుకు కృషి..

**-ప్రతాపగిరి కొండలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణ..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో





జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలంలోని ప్రతాపగిరి కొండలను ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బృందంతో కలిసి సుమారు 6కిలోమీటర్లు నడిచి కొండ చివరి ప్రాంతాల వరకు వెళ్లి పరిశీలించారు. ప్రతాపగిరి కొండలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి అవకాశాలు, సహజ సంపదల సంరక్షణ అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. కొండ ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు అటవీ శాఖ ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతుల ఏర్పాటుపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రకృతి సంపదను కాపాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రతాపగిరి కొండలను జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రముగా మార్చేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.



# ప్రధాని మోది, కేంద్రమంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..

## దక్షిణ్, రాయ్‌పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలపై.. ప్రధాని మోది, కేంద్రమంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలపై గురువారం బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక బిజెపి నాయకులతో కలిసి ప్రధాన నరేంద్ర మోది, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, బండి సంజయ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ హైద్రాబాద్ హజ్రత్ నిజామొద్దిన్ (దక్షిణ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నెంబర్ 12721), సికింద్రాబాద్ నుండి రాయ్‌పూర్ వరకు (రాయ్‌పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, ట్రైన్ నెంబర్ 12771) రైళ్లు ఇకపై జమ్మికుంట ఆగనున్నాయని ఆయన తెలిపారు. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రైల్వేశాఖ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. హైద్రాబాద్ నుండి హజ్రత్ నిజమొద్దిన్ బయలుదేరే రైళు రాత్రి 1.34 గంటలకు జమ్మికుంటలో ఆగుతుందని, హజ్రత్ నిజామొద్దిన్ నుండి హైద్రాబాద్ బయలుదేరే రైలు 11.39కి జమ్మికుంటలో ఆగుతుందని ఆయన తెలిపారు. సికింద్రాబాద్ నుండి రాయ్‌పూర్ వెళ్లే రాయ్‌పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 1.04 నిమిషాలకు జమ్మికుంటలో ఆగి రాయ్‌పూర్ బయలుదేరుతుందని, నేటి నుండి రైళ్లు జమ్మికుంటలో ఆగుతాయనే విషయాన్ని ఒకటి, రెండు రోజుల్లో దక్షిణ మధ్య రైల్వే నోటిపికేషన్ జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రెండు రైలు బండ్లు జమ్మికుంటలో ఆగాలని పలుమార్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకురాగా, ఆయన రైల్వే అధికారులతో మాట్లాడి వాటిని జమ్మికుంటలో ఆగేందుకు మెప్పించి, ఒప్పించారని కృష్ణారెడ్డి అన్నారు. ప్రజల, రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ మంచి నిర్ణయం తీసుకుందని, ఎన్నో ఏళ్ల నీరిక్షణకు తెరదించి, రైళ్ల నిలుపుదల కోసం కృషి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు, జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజల సమస్యను పరిష్కరించిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ప్రధాని నరేంద్రమోదిలకు బిజెపి జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కంకణాల సురేందర్ రెడ్డి, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కంకణాల రమారెడ్డి, బచ్చు శివన్న, సహార శ్రీనివాస్, ఇల్లందకుంట, హుజురాబాద్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, రావుల కుమార్, రామిడి ఆదిరెడ్డి, గొట్టెముక్కల సంపత్‌రావు, ఉడ్డుల మహేందర్‌లతో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలో గురువారం వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి,



ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యాయకులు, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి బోధకుడు ఉత్తమ ఉపాధ్యాయుడేనని, అన్ని వృత్తులలో కన్నా ఉపాధ్యాయ ఎంతో పవిత్రమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాకులు సిహెచ్ భాస్కర్, కత్తెరశాల కల్పన, సుమలత, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన మహోత్సవం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలో గణేష్ నిమజ్జన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా భక్తులు గణేష్ విగ్రహాలను అలంకరించి, ఊరేగింపుగా తీసుకెళ్లి నీటి వనరులలో నిమజ్జనం చేశారు. గూడూరు గ్రామంలో శ్రీ విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. భజన భక్తి మండలి సభ్యులు, భక్తులు ప్రత్యేకంగా రూపొందించిన సంగీతం, నృత్యాలు, మంత్రోచ్చారణలతో అలంకరించిన వాహనాలలో గణేష్ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఊరేగింపు తర్వాత గణేష్ విగ్రహాలను "గణపతి బప్పా మోరియా" అనే నినాదాల మధ్య చెరువులు, వాగులలో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ లడ్డూలను భక్తులకు వేలం వేశారు. మహిళలు కోలాటం వంటి సంప్రదాయ నృత్యాలు చేస్తూ, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సంస్కృతి, విశ్వాసం యొక్క శక్తివంతమైన ప్రదర్శన, భక్తులు గణేష్ దేవుని ఆశీస్సులను పొందడంతో పాటు, సమాజంతో కలిసి పండుగ స్ఫూర్తిని జరుపుకున్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉమ్మారెడ్డి, సునీత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉమ్మారెడ్డి, సునీత లు ఎంపికయ్యారు. చల్లూరు ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఉమ్మారెడ్డి, సునీత లు అదే పాఠశాలలో విజయవంతంగా అమలు పరుస్తున్న లిటరరీ లాంతరు ప్రోగ్రామ్ యొక్క లోగోను ఉమ్మారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియం లో ఆవిష్కరించారు. ఒకే పాఠశాల నుండి ఇద్దరు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమారాచార్య, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.





## మోషన్ కాలేజిలో మహా అన్నదాన కార్యక్రమం

ప్రభాతవార్త సుబేదారి:

హన్మకొండ ఎర్రగట్టు గుట్ట వద్ద మోషన్ జూనియర్ కాలేజీ లో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. మోషన్ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఎనిమిది రోజుల నుండి గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ రోజు అన్నదానం కార్యక్రమం చేపట్టగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు, కాలనీ భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, కాలేజీ సభ్యులు వడ్లకొండ సుమలత, సుష్మిత, సిద్దేష్ గౌడ్, మండల రాజు, శనిగరపు సుమన్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఆరూరి రమేష్

హసన్ పర్తి, సెప్టెంబర్ 4, ప్రభాకర్ వార్త.



వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండలం లోని జయగిరి గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి కొత్తకొండ సుభాష్ అమ్మ చనిపోయింది తల్లి గారైన ఉపేంద్ర మరణించిన విషయాన్ని తెలుసుకున్న వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ గురువారం కొత్తకొండ ఉపేంద్ర పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సుభాష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి మానసిక ధైర్యాన్ని కలిగించాడు.

## అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించిన విజయ శ్రీ సయ్యద్ రజాలి



కాజీపేట్ మండల్/ప్రభాతవా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 63వ డివిజన్లోని విష్ణుపురి వెస్లీ హై స్కూల్ వారు మహాగణపతి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి,మహా అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కులాలకు మతాలకు అతీతంగా ఒక పాఠశాల భవనంలో గణనాధుని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు ప్రిన్సిపాల్,మూర్తి దంపతులను కార్పొరేటర్ అభినందించారు ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు వెస్లీ స్కూల్ ప్రిన్సిపాల్ మూర్తి 45వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీలేఖ కృష్ణ దంపతులు టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు

## నేడు మిలాద్ఉననబీముస్తాబైన దర్గాలు, మసీదులు

పరకాల సెప్టెంబరు 4 (ప్రభాత వార్త)

ప్రపంచశాంతి విశ్వశాంతి, సమాజశ్రేయస్సుకోసం ప రితపించిన మహమ్మద్ ప్రవక్త జయంతిని ముస్లింలు 'మిలాద్ఉననబీ' పండుగగా జరుపుకుంటారు.మిలాద్ఉననబీ వేడుకలను శుక్రవారం జరుపుకొనేందుకు డివిజన్ వ్యాప్తంగా మసీదులు, దర్గాలలో సామూహిక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఉదయం 'జులుసే మహ్మదీయా' పేరు తో శాంతిర్యాలీలు, మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు, సాయంత్రం మహమ్మద్ ప్రవక్త కేశాన్ని దర్శనం జరుపుకోనున్నారు ముస్లీం సోదరులు. పండుగను పురస్కరించుకుని మసీదులు, దర్గాలు విద్యుద్దీపాలంకరణల్లో ఆకట్టుకుంటున్నాయి. ప్రపంచశాంతి విశ్వశాంతి, సమాజశ్రేయస్సుకోసం ప రితపించిన మహమ్మద్ ప్రవక్త జయంతిని ముస్లింలు 'మిలాద్ఉననబీ' పండుగగా జరుపుకుంటారు.మిలాద్ఉననబీ వేడుకలను శుక్రవారం జరుపుకొనేందుకు డివిజన్ వ్యాప్తంగా మసీదులు, దర్గాలలో సామూహిక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఉదయం 'జులుసే మహ్మదీయా' పేరు తో శాంతిర్యాలీలు, మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు, సాయంత్రం మహమ్మద్ ప్రవక్త కేశాన్ని దర్శనం జరుపుకోనున్నారు ముస్లీం సోదరులు. పండుగను పురస్కరించుకుని మసీదులు, దర్గాలు విద్యుద్దీపాలంకరణల్లో ఆకట్టుకుంటున్నాయి.

## ఆర్టీసీ ఉద్యోగుల హక్కుల సాధకు మరో ఉద్యమం తప్పదు

సెప్టెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ఆర్టీసీ ఉద్యోగుల హక్కుల సాధనకు మరో ఉద్యమం తప్పదని ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య పిలుపునిచ్చారు. ఆర్టీసీ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021, 2025 పే స్కేల్ వెంటనే చేయాలని యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. కండక్టర్, డ్రైవర్, మెకానికులకు అధిక పని భారాన్ని మోపుతూ ఆందోళనకు గురి చేయవద్దని 9 డిపోలలో పెంచిన కిలోమీటర్స్ తగ్గించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కరీంనగర్ జోన్ పరిధిలో ఉన్న ఉద్యోగులందరికీ టి ఐ త్రీ నుండి టిఐ 2, ఎస్ టి ఐ, సీఐ మరియు ఎల్ హెచ్ నుండి ఎంసీ, ఏఎంఎఫ్, ఎం.ఎఫ్ వరకు యాజ్ పర్ సీనియార్టీ ప్రకారము వెంటనే ప్రమోషన్లు ఇప్పించాలని కరీంనగర్ జోన్ ఇడి సోలామన్ కి విజ్ఞప్తి చేశారు. వరంగల్ రీజియన్ పరిధిలో 9 డిపోలో ఉన్న ఉద్యోగులందరికీ డ్రైవర్ కండక్టర్ మెకానిక్ లకు ట్రాఫిక్ ఏడిసి, టెక్నికల్ ఏ డి సి, ఎల్ హెచ్, యాజ్ పర్ సీనియార్టీ ప్రకారం వెంటనే ప్రమోషన్లు ఇప్పించాలని వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను కి విజ్ఞప్తి చేశారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

పరకాల సెప్టెంబర్ 4 (ప్రభాత వార్త)



ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పరకాల ఏడిఏ జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏ డి ఏ గురువారం పట్టణంలోని అరుణ ఎరువుల దుకాణాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాల్లోని నిల్వలను, స్టాక్ రిజిస్టర్లను, సేల్ రిజిస్టర్లను, బిల్ బుక్కులను, పాస్ మిషన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ పాస్ మిషన్ల ద్వారా మాత్రమే యూరియాను రైతులకు విక్రయించాలని ఆదేశించారు.ఎంఆర్పీ ధరలకే ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠినచర్యలు తీసు కొంటామన్నారు. ఏ డి ఏ వెంట మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీ మహాత్మ హై స్కూల్ లో ఘనంగా ఓనం పండగ వేడుకలు

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్4 గురువారం నాడు కేరళ సాంప్రదాయక పండుగ అయిన ఓనం ను అత్యంత వేడుకగా నిర్వహించారు ఈ పండుగలో పూలతో వివిధ రకాల ముగ్గులు వేసి వాటి ప్రాధాన్యత ను వివరించారు పూల గొప్పతనం వాటి సుకుమారం విలువలు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సరికొండ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాల లో కేరళ ఉపాధ్యుయులు వారి సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రత్యేకంగా ఈ ఓనం పండుగను నిర్వహించిన చేస్తున్నట్లు చెప్పారు విద్యార్థులు పూల వల్లే వికసించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కుంట సరిత రమేశ్ కేరళ ఉపాధ్యాయులు కిరణ్ స్మిజ సుమారు జానీ కాలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శారద విద్యాలయంలో గురుపూజోత్సవ వేడుకలు

పరకాల సెప్టెంబర్ 4 (ప్రభాత వార్త)పరకాల పట్టణంలోని శారద విద్యాలయం ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్క సత్యనారాయణ గౌడ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి సమాజానికి ఉత్తమమైన పౌరులుగా క్రమశిక్షణ అవసరమని చెప్పారు. విద్యార్థులు భవిష్యత్తు తరగతి గదిలోని ఉపాధ్యాయులపై ఆధారపడుతుందని అన్నారు.దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి, ఎదుటివారికి బోధించడం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని బాగా నమ్మిన వ్యక్తిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ ప్రభుత్వ కళాశాలలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 4:




స్థానికకాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండ లో లాంచ్ గర్ల్స్ మరియు కళాశాల మహిళా సాధికారిక శాఖ ఆధ్వర్యంలో గర్ల్ బాస్ అడ్వైజర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో కళాశాల ప్రధానాచార్యులు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల మహిళా అధ్యాపకులకు లాంచ్ గర్ల్స్ గర్ల్ బాస్ అడ్వైజర్ల మూడు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించామని శిక్షణ పొందిన అధ్యాపకులు మా కళాశాల విద్యార్థినులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థినులకు ఈ శిక్షణ చాలా ఉపయోగపడుతుందని, జీవితంలో ఎదగడానికి కావలసిన నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా అమ్మాయిలు లక్ష్యాలను సాధిస్తారని, వాళ్ళ కాళ్ళ మీద వారు నిలబడి ఉద్యోగస్థులుగా, వ్యాపారవేత్తలుగా ఎదగగలరని తెలిపారు.ఈ కార్యక్రమ లాంచ్ గర్ల్స్ శిక్షకులు డా. అనుశీలా ఛటర్జీ, జె. జయవర్ధన్ లను ప్రిన్సిపాల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి రజనీలత, మహిళా సాధికారిక శాఖ కన్వీనర్ డా.కోమల,సభ్యులు డా.నమత,డా. విజయ లక్ష్మి ,డా.సంధ్యా రాణి,డా. గౌరి,డా.పల్లవి,అధ్యాపకులు డా.రోహిణి,డా.సుమతి, వి.గాయత్రీదేవి,డా.ప్రసూన, డా.మంగమ్మ,డా. శ్రవణ,డా. అరుణ,డా. వందన,శ్రీమతి సునీత,డా.ఉమ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడి పార్థివదేహానికి కాంగ్రెస్ జెండాతో ఘన నివాళి అర్పించిన జంగా

ధర్మసాగర్ సెప్టెంబర్ 4 (ప్రభాత వార్త):

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగారపు అమృతరావ్ తండ్రి గంగారపు ఆదాము అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా వారి భౌతిక దేహానికి తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలదండ వేసి నివాళులర్పించారు. అమృత రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ ధర్మసాగర్ మాజీ ఎంపీటీసీ రొండి రాజు వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ జిట్ట చంటి తదితరులు పాల్గొన్నారు.

## పాత్ ఫైండర్ ప్రిన్సిపాల్ సు భానుద్దీన్ కి గురుబ్రహ్మ అవారు



ఐనవోలు,ప్రభాతవార్త (శ్రీనివాస రామా నుజన్ ఫౌండేషన్) గురుబ్రహ్మ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు పాత్ ఫైండర్ పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ సుభానుద్దీన్ ఎంపికయ్యారు.హైదరాబా ద్ నాంపల్లిలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో బుధవారం రాత్రి ఎస్ఆర్ఎఫ్ గురుబ్రహ్మ అవార్డుల ప్రధానోత్స వాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఐఏఎస్ డా.జయప్రకాష్ నారాయణ చేతు ల మీదుగా ప్రిన్సిపాల్ మహ మ్మద్ సుభానుద్దీన్ గురుబ్రహ్మ అవార్డును అందుకున్నారు.పోటీ ప్రవేశ పరీక్షల కొరకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ విద్యార్థులు విద్యను అభ్యసించుటకు సహకరిస్తు స్పందుకుగాను సేవలను గుర్తించిన ఎస్ఆర్ఎఫ్ వారు ఈ అవార్డుకు తనను ఎంపిక చేసి నట్లు ప్రిన్సిపల్ సుభానుద్దీన్ తె లిపారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎన్.వెంకటేశ్వర్ రావు,ఉపాధ్యాయ బృందం ప్రిన్సిపాల్ ను అభినందించారు.